## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:14 | మంగళవారం సెప్టెంబర్ 29,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కాంగ్రెస్ అభ్యర్థుల్ని రెండుసార్లు ఓడించా

- 2006లో జడ్పీటీసీ విజయం
- 2007లో ఎమ్మెల్సీగా గెలుపు
- 2009, 2014లో ఎమ్మెల్యేగా విజయం
- 2017లో కాంగ్రెస్‌లో చేరిక
- 2019లో ఎంపీగా గెలుపు
- కేసీఆర్‌తో రాజకీయ పోరు
- రాహుల్ గాంధీనే నా నాయకుడు



**దిల్లీ:** ఉత్తర భారత్, దక్షిణ భారత్‌లో రాజకీయాల శైలి వేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అస్సాం దినపత్రిక ప్రతిదిన్ కాన్క్లేవ్‌లో పాల్గొన్న ఆయన.. 'ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్' అంశంపై మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో విద్యార్థి సంఘాలు చాలా తక్కువగా ఉంటాయని చెప్పారు. లెఫ్ట్, రైట్ సంఘాలున్నాయని, ఎన్ఎస్‌యూఐ ప్రభావం పెద్దగా లేదని తెలిపారు. యూనివర్సిటీల్లో విద్యార్థి సంఘంలో ఉన్నా.. గ్రామంలో మాత్రం కాంగ్రెస్‌లో ఉంటారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో భాజపాకి పెద్దగా ప్రాధాన్యత లేదని, విద్యార్థి రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే.. రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభావం ఉందని చెప్పారు.

" నేను 2006లో జడ్పీటీసీగా.. 2007లో ఎమ్మెల్సీగా గెలిచా. ఆ రెండు సార్లు కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించా. నాడు అక్కడ కాంగ్రెస్, తెలుగుదేశం రెండు పార్టీలే ఉన్నాయి. అప్పట్లో నాకు జిల్లా కాంగ్రెస్ నేతలతో పెద్దగా సంబంధాలు లేవు. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షమే మేలని భావించా. అందుకే నాడు తెలుగుదేశంలో చేరా. తెదేపా నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలిచా. అప్పుడు తెదేపా కేంద్రంలో ఎన్డీఏతో ఉంది. ఏపీలో ఎన్డీయే ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. నేను రెండింటితో పోరాడాల్సి వచ్చింది. 2014 ఎన్నికల తర్వాత కేసీఆర్, రేవంత్ మధ్య పోటీగా మారింది. కేసీఆర్ నన్ను అనేకసార్లు జైలుకు పంపారు. నేను అసెంబ్లీ కంటే జైలుకే ఎక్కువ సార్లు వెళ్లాను. నాయకత్వం ఏపీలో ఉండటంతో తెదేపాకి తెలంగాణలో ప్రాధాన్యం తగ్గింది. రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ సహా శ్రేయోభిలాషులంతా కాంగ్రెస్‌లో ఉన్నారు. రాహుల్ గాంధీని కలిసి 15 నిమిషాలు మాట్లాడాం. ఆ రోజే రాహుల్ నా నాయకుడు అని నిర్ణయించుకున్నా. 2017లో కాంగ్రెస్‌లో చేరాను. 2019లో ఎంపీగా గెలిచాను. రాహుల్ గాంధీకి ఎలాంటి వ్యక్తిగత అజెండాలు లేవు. దేశమే ఆయనకు ముఖ్యం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సీఈసీ, భాజపాపై ఉత్తమ్ ఫైర్

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి
- ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపణ
- తెలంగాణలో 30% ఓట్లు ప్రభావితం
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి
- రాహుల్ నాయకత్వంలో పోరాటం
- 'రాహుల్ ప్రధాని కావడం ఖాయం'



**సూర్యాపేట:** కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇష్టం లేని వారి ఓట్లను తొలగిస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. సీఈసీ ద్వారా ఓటరు జాబితాను ప్రభావితం చేస్తున్నారని విమర్శించారు. సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. " రాష్ట్రాల్లో ఓట్లు తొలగించి భాజపా అధికారంలోకి వస్తోంది. తొలగించిన ఓట్లు చేర్చే అవకాశం లేకుండా కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో 30శాతం ఓట్లు ప్రభావితం అవుతున్నాయి. ఇలాంటి కుట్రలకు పాల్పడిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి. దేశంలో సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. సీఈసీని తొలగించేంత వరకు రాహుల్ నాయత్వంలో పోరాటం చేస్తూనే ఉంటాం. ఎన్ని కుట్రలు చేసినా.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం" అని ఉత్తమ్ అన్నారు.



## తెలంగాణ 'స్థానికత'పై క్లారిటీ

- నాలుగేళ్ల రూల్ తప్పనిసరి
- సుప్రీంకోర్టు కీలక తీర్పు
- రాష్ట్రపతి ఉత్తర్వులే ఆధారం
- స్థానిక రిజర్వేషన్‌కు 4 ఏళ్ల విద్య
- పిటిషన్ డిస్మిస్ చేసిన కోర్టు
- తెలంగాణ ప్రభుత్వ జీవోకు సమర్థన

దిల్లీ: తెలంగాణ 'స్థానికత' అంశంపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత ఇచ్చింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల రూల్ తప్పనిసరి అని తెలిపింది.

2 లో

# రీసర్వేతో భూ సమస్యలకు చెక్



2 లో

- జిల్లాకు 70 గ్రామాల్లో సర్వే
- 413 గ్రామాల్లోనూ రీసర్వే
- ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు
- జియో మ్యాప్, ఎల్‌పీఎం నంబర్
- హద్దులు, రికార్డుల సమస్యలకు పరిష్కారం
- సాదాబైనామాలపై ప్రత్యేక దృష్టి
- భూ భారతి లక్ష్యం : పారదర్శక రికార్డులు

తెలంగాణ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సమగ్ర రీసర్వే చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ భారతి కింద తొలి దశలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేయనున్నట్లు వెల్లడించారు. నక్షాలు అందుబాటులో లేని మరో 413 గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేయనున్నట్లు చెప్పారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



## ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి: సుప్రీం కోర్టు

సీబీఎస్ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది.




# రూ.71.89 లక్షల మోసం

## .. 15 ఏళ్ల తర్వాత వెలుగులోకి!

» హైదరాబాద్‌కు చెందిన అమన్‌దీప్‌పై రాజ్‌కోట్‌లో కేసు నమోదు
» నెలకు 4 శాతం రాబడి పేరుతో మోసం చేశారంటూ ఆరోపణలు
» నిందితుల జాబితాలో జునాగఢ్‌కు చెందిన రాజీవ్ శర్మ పేరు సైతం

హైదరాబాద్: ఇదో చిత్రమైన కేసు... 15 ఏళ్ల క్రితం జరిగిన రూ.71.89 లక్షలకు సంబంధించిన వ్యవహారం ఇప్పుడు గుజరాత్‌లో తెరపైకి వచ్చింది.

# ఖైరతాబాద్‌లో దిమ్మతిరిగే ఫలితం!

- దానం నాగేందర్ సంచలనం
- 'సర్' ప్రభావం ఉండదు
- సీఈసీ రాజీనామా చేయాలి
- సుప్రీంకోర్టు సుమోటో తీసుకోవాలి

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని మాజీ మంత్రి దానం నాగేందర్ అన్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలంటూ నెక్లెస్ రోడ్డులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో దానం నాగేందర్ పాల్గొన్నారు.



2 లో

# ఏనుగుల సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

చిత్తూరు: చిత్తూరు జిల్లా పడిపుట్లబైలులో ఏనుగుల సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షించారు. ఏనుగుల కదలికలపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని, మనుషులపై దాడి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాటిని అడవిలోకి మళ్లించేందుకు ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట్ల కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని ఆదేశించారు. హనుమాన్ బృందాలు, పోలీసు,



రెవెన్యూ సిబ్బంది సాయంతో నిఘా పెట్టాలన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలన్నారు.

# తుపాను ఎఫెక్ట్..

## పంటనష్టం వివరాలు త్వరగా ఇవ్వండి: అచ్చెన్నాయుడు



అమరావతి: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పంటనష్టం లెక్కింపును వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి బాధిత రైతు వివరాలనూ నమోదు చేయాలని సూచించారు. 14 జిల్లాల్లోని 89 మండలాలు, 351 గ్రామాల్లో ఉద్యాన పంటలు ప్రభావితమైనట్లు అచ్చెన్న పేర్కొన్నారు.

"1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలకు, 190 మండలాల్లోని 1,229 గ్రామాల్లోని 44,029 హెక్టార్ల వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. 71,796 మంది రైతులకు పంటనష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ గుర్తించింది" అని అచ్చెన్న పేర్కొన్నారు.

# భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం




## తెలంగాణ సచివాలయంలో

# తీవ్ర ఉద్రిక్తత




# చిన్నారుల కంటెంట్‌పై ఉక్కుపాదం

- 15,326 నంబర్లు బ్లాక్
- 7,800 వెబ్ లింకులు బ్లాక్
- 100 డివైజ్‌లు సీజ్
- రహస్య గ్రూపులపై నజర్
- నిందితుల గుర్తింపులో పోలీసులు
- 1930కు ఫిర్యాదు చేయండి




చిన్నారుల లైంగిక కంటెంట్ ను ఆన్‌లైన్‌లో వ్యాప్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాజస్థాన్ పోలీసులు సిద్ధమయ్యారు.

# రూ.71.89 లక్షల మోసం.. 15 ఏళ్ల తర్వాత వెలుగులోకి!

మొదటిపేజీ తరువాయి

నెలకు నాలుగు శాతం చొప్పున రాబడి పేరుతో ఈ మొత్తం తీసుకుని మోసం చేశారంటూ అక్కడి రాజ్‌కోట్ పోలీసులకు ఫిర్యాదు అందడంతో శనివారం కేసు నమోదు చేశారు. నిందితుల జాబితాలో హైదరాబాద్‌కు చెందిన అమన్‌దీప్ సింగ్ ఠాకూర్‌తో పాటు జునాగఢ్‌కు చెందిన రాజీవ్ శర్మ కూడా ఉన్నారు. అక్కడి ప్రముఖ ఆడిట్, ఆర్థిక సలహాదారు పరేష్ మెన్‌పరా ఫిర్యాదు మేరకు నమోదు చేసిన ఈ కేసు దర్యాప్తు కోసం త్వరలోనే రాజ్‌కోట్ పోలీసులు హైదరాబాద్ చేరుకోనున్నారు.

ప్రాథమిక సమాచార నివేదికలోని (ఎఫ్ఐఆర్) అంశాల ప్రకారం... 2011లో ఓ సంస్థకు ఆడిట్ నిర్వహిస్తున్న సమయంలో రాజీవ్ శర్మతో బాధితుడు పరేష్‌కు పరిచయం ఏర్పడింది. జునాగఢ్‌లోని గుజరాత్ ఇండ్రస్టియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (జీఐడీసీ) పరిధిలోని వెట్‌టెల్ కమోడిటీస్ లిమిటెడ్ సంస్థలో పెట్టుబడి పెట్టాలంటూ సూచించిన శర్మ అహ్మదాబాద్‌కు చెందిన ప్రణవ్ షా, చింతన్ షాలను పరిచయం బాధితుడికి చేశాడు.

ఈ ద్వయం తమ ప్రాజెక్టుకు సంబంధించి పరేష్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. తాను ఆ సంస్థ ఏజెంట్‌నని శర్మ చెప్పడంతో పాటు పెట్టుబడిపై నెలకు నాలుగు శాతం రాబడితో పాటు లాభాల్లో 60 శాతం వాటా ఇస్తామని నిందితుడు హామీ ఇచ్చినట్లు పరేష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెట్టుబడి మొత్తాన్ని బంగారం, వెండి ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో వినియోగిస్తామని ఆ సమయంలో వాళ్లు చెప్పినట్లు తెలిపారు. ఆ తర్వాత సంస్థ చైర్మన్‌గా హైదరాబాద్‌కు చెందిన అమన్‌దీప్ సింగ్ ఠాకూర్‌ను పరిచయం చేశారు.

పెట్టుబడికి బ్యాంకు హామీ ఇప్పిస్తామని శర్మ భరోసా ఇవ్వడంతో పరేష్ రూ.71.89 లక్షలు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించారు. 2011 సెప్టెంబర్ 14న వీరి మధ్య దీనికి సంబంధించిన అధికారిక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఎంఓయూ కూడా రాసుకున్నారు. అనంతరం తన డబ్బుతో అమన్‌దీప్ సింగ్ ఠాకూర్‌తో ట్రేడింగ్ నిర్వహించగా, జునాగఢ్ నుంచి శర్మ ఆ సంస్థ కార్యకలాపాలను నిర్వహించినట్లు పరేష్ ఆరోపించారు. అయితే హామీ ఇచ్చిన మేరకు లాభాలతో పాటు పెట్టుబడి కూడా తిరిగి చెల్లించకపోవడంతో బాధితుడు శర్మను సంప్రదించారు.

ఈ సమయంలో అమన్‌దీప్ సింగ్ ఠాకూర్ ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తాడని శర్మ హామీ ఇచ్చినట్లు బాధితుడు రాజ్‌కోట్ పోలీసులకు తెలిపారు. ఈ క్రమంలోనే నగదు తిరిగి చెల్లిస్తున్నానంటూ అమన్‌దీప్ సింగ్ ఠాకూర్ రెండు చెక్కులు జారీ చేశారు. అయితే ఆ బ్యాంకు ఖాతాల్లో నిధులు లేని కారణంగా అవి బౌన్స్ అయ్యాయి. దీంతో బాధితుడు పరేష్ దీనిపై 2012 మార్చి 17న నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) చట్టం కింద నోటీసు జారీ చేశారు. దీనిపైనా నిందితుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో తాజాగా రాజ్‌కోట్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.

# భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

భారత కోస్ట్‌గార్డ్ సమయస్ఫూర్తితో సముద్రంలో భారీ ప్రమాదం తప్పింది. ఒకవైపు ఇంజిన్ వైఫల్యం, మరోవైపు లీకేజీ కారణంగా బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు చేరడంతో సముద్రంలో అస్థిరంగా మారిన ఓ విదేశీ నౌకను నీటమునగకుండా కాపాడింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 37 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

ఐసీజీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎంటీ సీగల్ 9 అనే నౌక 23 మంది సిబ్బంది, 9,000 మెట్రిక్ టన్నుల పామాయిల్ లోడ్‌తో ఒడిశాకు వస్తోంది. అయితే.. ఆదివారం ప్రధాన ఇంజిన్ ఫెయిలయ్యింది. దీనికి తోడు బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు వేగంగా ప్రవేశించడంతో.. నౌక ప్రమాదకరంగా ఒకవైపు వంగిపోయింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. అత్యవసర సాయం కోరుతూ భారత కోస్ట్‌గార్డ్‌ను సంప్రదించారు.

స్పందించిన ఐసీజీ వెంటనే ఐసీజీఎస్ విశ్వాస్త్ అనే నౌకను ఘటనా స్థలానికి పంపించింది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ప్రత్యేక బృందం.. క్లిష్టమైన పరిస్థితుల్లోనే ఆ నౌకలోకి ప్రవేశించింది. అధునాతన పరికరాలను ఉపయోగించి.. నీటిని తోడేయడంతోపాటు లీకేజీని అరికట్టింది. ఇతర నష్టనివారణ చర్యలూ తీసుకుంది. దీంతో ఆ నౌక మునిగిపోయే ప్రమాదం నుంచి బయటపడింది. ముందుజాగ్రత్త చర్యగా మరో రెండు నౌకలను, గగనతల నిఘా కోసం భువనేశ్వర్ నుంచి డోర్నియర్ విమానాన్ని కూడా ఐసీజీ రంగంలోకి దించింది.

అనంతరం పారాదీప్ పోర్ట్ అథారిటీకి చెందిన డాల్ఫిన్ అనే టగ్ బోట్.. ఆ నౌకను పారాదీప్ తీరానికి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఇంజిన్‌కు మరమ్మతులు జరుగుతున్నాయి. తొలుత ఘటనాస్థలంలో స్వల్ప పామాయిల్ పొర కనిపించినప్పటికీ.. సోమవారం నాటికి పూర్తిగా తొలగిపోయినట్లు గుర్తించామని ఐజీసీ అధికారులు తెలిపారు.

# తెలంగాణ సచివాలయంలో తీవ్ర ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ సచివాలయంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఏళ్లు గడుస్తున్నా తమకు రావాల్సిన బిల్లులు రాకపోవడంతో విసిగిపోయిన రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వచ్చిన వారిని భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగాయి.

సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకారులు వాపోయారు. తమ సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను, ఫైనాన్స్ సెక్రటరీని కలిసేందుకు ప్రయత్నిస్తే అధికారులు అనుమతించడం లేదని మండిపడ్డారు. ఎన్నిసార్లు చుట్టూ తిరిగినా భట్టిని కలిసే అవకాశం ఇవ్వడం లేదని, కనీసం అపాయింట్‌మెంట్ కూడా దొరకడం లేదని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### భీష్మించుకు కూర్చున్న ఆందోళనకారులు

తమకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో అపాయింట్‌మెంట్ ఇప్పించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఛాంబర్ ఎదుట బైఠాయించి భీష్మించుకు కూర్చున్నారు. ప్రభుత్వ తీరుపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

### పోలీసులతో వాగ్వాదం

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సచివాలయ భద్రతా సిబ్బంది, పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సచివాలయంలో ప్రభుత్వ ప్రతినిధుల ఛాంబర్ వద్దే బాధితులు ఆందోళనకు దిగడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం కొనసాగింది.

# రీసర్వేతో భూ సమస్యలకు చెక్

మొదటిపేజీ తరువాయి

సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల లోపాలు, అబాది ఆస్తుల సమస్యలను కూడా సర్వే ద్వారా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపైనా మంత్రి కీలక వివరాలు వెల్లడించారు.

దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. భూముల హద్దులు, పాత రికార్డుల్లో తప్పులు, సాదాబైనామాలు, అబాది ఆస్తులు వంటి సమస్యలకు సమగ్ర భూ సర్వే ద్వారా పరిష్కారం చూపవచ్చని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే కీలక మార్గమని ఆయన పేర్కొన్నారు. వనపర్తిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖలపై సమీక్ష నిర్వహించిన తర్వాత మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. వనపర్తిలో రెవెన్యూ అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా తొలి దశలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్ర భూ సర్వే చేపడుతున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా నక్షాలు అందుబాటులో లేని మరో 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేయనున్నట్లు వెల్లడించారు.

ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి చెప్పారు. సర్వే పూర్తి అయిన తర్వాత భూ యజమానులకు భూమికి సంబంధించిన వివరాలను మరింత స్పష్టంగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే తెలంగాణలో భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రీసర్వేను రాష్ట్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో రీసర్వే పూర్తయిన అసైన్డ్ భూములకు సంబంధించిన రైతులకు పట్టాదార్ పాస్‌బుక్కులు అందించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యాధునిక సాంకేతిక పరికరాలను సమకూర్చుతోందని పొంగులేటి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలో అదనపు రోవర్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. జిల్లాల అవసరాలకు అనుగుణంగా వాటిని కేటాయిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే పనులను వేగవంతం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయ ప్రచారాలకు దూరంగా ఉండి ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా పనిచేయాలని సర్వేయర్లకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రెవెన్యూ రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి సమస్యలను సమగ్ర సర్వే ద్వారా పరిష్కరించే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దశాబ్దాలుగా భూమిని సాగు చేస్తున్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను కూడా గుర్తించి.. నిబంధనల ప్రకారం సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులకు సంబంధించి గతంలో స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇకపై సర్వే ద్వారా ప్రతి ఆస్తి విస్తీర్ణం, హద్దులు వంటి వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరచనున్నట్లు చెప్పారు. ధరణి వ్యవస్థ కారణంగా ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ భూ భారతి ద్వారా మరింత పారదర్శకమైన భూ రికార్డుల వ్యవస్థను తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, మ్యాప్, జియో కోఆర్డినేట్స్ వంటి వివరాలు అందుబాటులో ఉంటే భవిష్యత్తులో హద్దులు, యాజమాన్యానికి సంబంధించిన వివాదాలను తగ్గించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది.

భూ సమస్యలను కార్యాలయాల్లో కూర్చొని కాకుండా ప్రజల కోణంలో పరిశీలించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల్లో కొన్ని ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను నెరవేర్చడంపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో 2 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి అయినట్లు చెప్పారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని తెలిపారు.

రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి చెప్పారు. రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మూడో, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

మొత్తంగా భూ భారతి కింద చేపడుతున్న రీసర్వే ద్వారా పాత భూ రికార్డుల్లోని సమస్యలను గుర్తించి, భూముల హద్దులు, మ్యాపింగ్, యాజమాన్య వివరాలను మరింత స్పష్టంగా నమోదు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రక్రియ పూర్తి అయితే భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

# మా నేత గెలవాల్సిన సీటును సైతం కుట్రపూరితంగా చోరీ చేశారు

ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు వ్యవహరిస్తూ బీజేపీకి అనుకూలంగా మారిందని విమర్శించారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికత లోపించిందని ఓటర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని పేర్కొన్నారు. దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా వ్యవహారాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

ఎన్నికల కమిషనర్ల పనితీరుపై అధికారుల్లోనూ అసంతృప్తి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతోందన్నది కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆరోపణగా పేర్కొన్నారు. బిహార్‌లో ఆర్జేడీ, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల వెనుక ఎన్నికల సంఘం మోసపూరిత వైఖరి ఉందని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత మీనాక్షి నటరాజన్ గెలవాల్సిన రాజ్యసభ స్థానాన్ని కూడా కుట్రపూరితంగా కోల్పోయేలా చేశారని విమర్శించారు. ఓట్ల అక్రమాల ద్వారా ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతోందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఇతర పార్టీ నేతలు పేర్కొన్నారు.

# ఖైరతాబాద్‌లో దిమ్మతిరిగే ఫలితం!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. "ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మతిరిగే ఫలితం వస్తుంది. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో అలా ఉంటుంది. ఈసీని అడ్డుపెట్టుకొని భాజపా ఓటు చోరీ చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటు చోరీతోనే కిషన్‌రెడ్డి గెలిచారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలి. 'సర్' లోపాల అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి"అని దానం నాగేందర్ అన్నారు.

# ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి: సుప్రీం కోర్టు

మొదటిపేజీ తరువాయి

2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది. అకస్మాత్తుగా సీబీఎస్ఈ భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను సంప్రదించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

# ఆన్‌లైన్‌లో చిన్నారుల అసభ్య కంటెంట్.. 15 వేల నంబర్లు బ్లాక్

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే సోమవారం 15,326 మొబైల్ నంబర్లు, దాదాపు 7800 వెబ్ లింకులు, సోషల్ మీడియా ప్రొఫైళ్లు, 100 ఎలక్ట్రానిక్ డివైజ్‌లను బ్లాక్ చేశారు. బాలల అసభ్య కంటెంట్ వ్యాప్తికి సంబంధించి భారీగా ఫిర్యాదులు అందుతున్న క్రమంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సైబర్ క్రైమ్ అదనపు డీజీపీ వీకే సింగ్ వెల్లడించారు. వాటిని పరిశీలించి నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.
ఈ కేటుగాళ్లు పలు యాప్‌లలో రహస్య గ్రూపులు, ఛానళ్లు ఏర్పాటు చేసి చిన్నారుల అసభ్య కంటెంట్‌ను విపరీతంగా షేర్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వాటిల్లో గుర్తుతెలియని వారితో పరిచయాలు పెంచుకుని.. ఆ తర్వాత వారు సూచించే యాప్‌లలోకి రావాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కంటెంట్ కనిపిస్తే డౌన్‌లోడ్ చేయడం, ఇతరులకు షేర్ చేయడం చేయకూడదని సూచించారు. వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ 'స్థానికత' అంశం.. మరోసారి సుప్రీంకోర్టు క్లారిటీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం నడుచుకోవాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. గతంలో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునరుద్ఘాటించింది. తెలంగాణ స్థానిక రిజర్వేషన్‌కు నాలుగేళ్ల విద్యాభ్యాసం తప్పనిసరి నిబంధనను సవాల్ చేస్తూ జెల్ల అంకిత దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. నిబంధన ఏకపక్షంగా ఉందన్న వాదనను జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం కొట్టివేసింది. ఎంబీబీఎస్ అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో విద్యాభ్యాసం చేస్తేనే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోను మరోసారి సమర్థించింది.

# ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులా? మీరే నష్టపోతారు: కేటీఆర్

హైడ్రాకు కాంగ్రెస్ నేతల భూములు కనపడవా?. రైతుల ఇంటికి పోలీసులను పంపాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెడితే మీరే నష్టపోతారు అంటూ వ్యాఖ్యలు చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణభవన్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలన మూడేళ్ల మురిపెం అయ్యింది. కాంగ్రెస్ 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది. తెలంగాణలో గడిచిన మూడేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి ఒక్క మంచి పనైనా చేశాడా?. రేవంత్ రెడ్డికి తెలిసింది భూములు అమ్మడం, భూములు కొనడం. రేవంత్‌కు తెలిసింది భూముల దందా ఒక్కటే. బహదూర్‌గూడ భూములపై రేవంత్ రెడ్డి కన్నుపడింది. రేవంత్ పేదల కడుపుకొట్టి పెద్దవాళ్ల కడుపు నింపే ప్రయత్నం చేస్తున్నారు. సుప్రీంకోర్టు వెళ్లి అయినా సరే మన భూములను కాపాడుకుందాం. బహదూర్‌గూడలో రేవంత్ రెడ్డికి రైతులు కనబడటం లేదు. అక్కడ రూ.6000 కోట్ల భూములు మాత్రమే కనిపిస్తున్నాయి. ఫార్మాసిటీని రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. అధికారంలోకి వచ్చాక మాత్రం ఫ్యూచర్ సిటీ కడుతామని అంటున్నారు.

రైతులు భూములు ఇచ్చింది.. ఫార్మా సిటీ కోసమే తప్పఫ్యూచర్ సిటీ కోసం కాదు. రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు మహేశ్వరం, కల్వకుర్తి ప్రాంతాల్లో భారీ భూదందా చేస్తున్నారు. బినామీలు ఎవరెవరు? వారి పేర్లు అన్ని సమయం వచ్చినప్పుడు చెప్తా. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెడితే మీరే నష్టపోతారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు.బుల్లెట్ ట్రైన్‌కు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు. బుల్లెట్ రైలు పేరుతో చేసే భూ దోపిడీకే మేము వ్యతిరేకం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం సేకరించిన భూముల్లోనే బుల్లెట్ ట్రైన్ పెట్టొచ్చు కదా. ఏడాదిన్నరలో మళ్లీ కేసీఆర్ వస్తారు. కేసీఆర్ వచ్చాక మళ్లీ మీ పట్టాలు మీకు అప్పగిస్తాం. మోసపోతే గోస పడతారని కేసీఆర్ ముందే చెప్పారు.' అని కామెంట్స్ చేశారు.

# ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీపై గెజిట్ నోటిఫికేషన్

ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు తెలంగాణ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. సెప్టెంబర్ 26వ తేదీతో అసెంబ్లీ కార్యదర్శి తిరుపతి గెజిట్ జారీ చేశారు. బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఎన్నికై కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్‌పై ఇటీవల హైకోర్టు అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. 2024 ఏప్రిల్ 23 నుంచి అనర్హత అమల్లోకి వచ్చినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ స్థానం అప్పటి నుంచి ఖాళీ అయినట్లు గెజిట్ జారీ అయ్యింది.


R.N.I. No. TELMUL/2016/71158.
ISSE No. 1051/2026-2028.

తెలంగాణ రాజ పత్రము
THE TELANGANA GAZETTE
PART-II EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 858-A] HYDERABAD, SATURDAY, SEPTEMBER 26, 2026.

NOTIFICATIONS BY HEADS OF DEPARTMENTS, Etc.

TELANGANA LEGISLATIVE ASSEMBLY

TELANGANA LEGISLATIVE ASSEMBLY - DISQUALIFICATION OF SRI DANAM NAGENDER, MEMBER ELECTED FROM 60-KHAIRATABAD ASSEMBLY CONSTITUENCY - VACANCY OF THE SEAT.

C.No.210/Legn./2026.

# జగిత్యాల జిల్లాలో అక్రమ మొరం, మట్టి తవ్వకాలు..

**•అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు**

(జనసముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా బ్యూరో:





జగిత్యాల జిల్లాలో మొరం, మట్టి అక్రమ తవ్వకాలు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుట్టలు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు అనే తేడా లేకుండా కొందరు అక్రమార్కులు యంత్రాలను వినియోగించి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.
తవ్వకాలు చేసిన మొరం, మట్టిని వెంచర్లు, భవన నిర్మాణ ప్రాంతాలకు తరలిస్తూ.. తమకు నచ్చిన ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడటంతో పాటు, ప్రకృతి వనరులు దెబ్బతింటున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
జిల్లా కేంద్రంతో పాటు పలు మున్సిపాలిటీల పరిధిలో మొరం విక్రయాలు సిండికేట్‌గా మారాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన ప్రాంతాల్లోనే తవ్వకాలు జరపాల్సి ఉండగా.. అనుమతులు లేని ప్రాంతాల్లో సైతం తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.
ముఖ్యంగా గుట్టలను తవ్వే విషయంలో సంబంధిత శాఖల అనుమతులు, పర్యావరణ నిబంధనలు పాటించాల్సి ఉన్నప్పటికీ.. కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. భారీ యంత్రాలతో తవ్వకాలు నిర్వహించి రాత్రింబవళ్లు మొరం, మట్టిని తరలిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.
అక్రమ తవ్వకాలపై స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తున్నప్పటికీ.. సకాలంలో స్పందన కనిపించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు స్పందిస్తున్నారనే విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి.
అసలు ఈ అక్రమ మొరం, మట్టి తవ్వకాల వెనుక ఎవరున్నారు?
అనుమతులు లేకుండా తవ్వకాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా.. అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ప్రభుత్వ భూములు, గుట్టల పరిరక్షణకు బాధ్యత వహించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లా ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. అక్రమ తవ్వకాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నీటిని కాపాడే గుంత.. కనిపించకుండా పోయింది !

**•చిన్మయ మార్గ్‌లో ఇంకుడు గుంత మాయంపై అధికారులకు ఫిర్యాదు**

మల్కాజిగిరి28 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):






భవిష్యత్‌లో నీటి కొరతను ఎదుర్కోకుండా వర్షపు నీటిని భూగర్భంలోకి చేర్చేందుకు ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతే ఇప్పుడు కనిపించకుండా పోయిందంటూ మీర్జాలగూడ డివిజన్ చిన్మయ మార్గ్ కాలనీకి చెందిన జంగాల శ్రీరామ్ యాదవ్ అధికారులను ఆశ్రయించారు. కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత ప్రస్తుతం అక్కడ కనిపించడం లేదని, ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఈ నిర్మాణం ఏ కారణంతో కనిపించకుండా పోయిందో అధికారులు స్పష్టం చేయాలని ఆయన కోరారు.
ఈ అంశంపై సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు శ్రీరామ్ యాదవ్ తెలిపారు. అనంతరం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంచే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిరక్షించడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ఒకవైపు నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూనే, ఇప్పటికే ఏర్పాటు చేసిన నిర్మాణాలు కనిపించకుండా పోవడంపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు.
ఇంకుడు గుంత ఎప్పుడు ఏర్పాటు చేశారు? ప్రస్తుతం ఎందుకు కనిపించడం లేదు? దానిని తొలగించినట్లయితే కారణం ఏమిటి? అనే అంశాలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఇంకుడు గుంత ఉన్న ప్రదేశాన్ని గుర్తించి, అవసరమైన పరిశీలన అనంతరం అదే ప్రాంతంలో తిరిగి ఇంకుడు గుంతను ఏర్పాటు చేయాలని కోరారు. వర్షపు నీటి సంరక్షణకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు భవిష్యత్‌లోనూ ప్రజలకు ఉపయోగపడేలా వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని శ్రీరామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో విద్యార్థులకు పోటీలు

ఎల్కతుర్తి సెప్టెంబర్ 28(జనసముద్రం)



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా జీవితం, పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన, కార్యక్రమ కన్వీనర్ పల్లెపాటి మధుకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు దేశ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం 'వికసిత్ భారత్--2047' అంశంపై విద్యార్థులు తమ ఆలోచనలు, ఆకాంక్షలను ఉపన్యాసాలు, చిత్రాల ద్వారా వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధనలు, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆధునిక వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అంశాలపై విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి దేశ నాయకత్వాన్ని చేపట్టనున్నారని, వారి ఆలోచనలు, సృజనాత్మకత భవిష్యత్ భారతదేశ నిర్మాణంలో కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి తన రంగంలో నైపుణ్యాన్ని సాధించి దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.
పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు సేవా సంకల్ప్ అభియాన్ ప్రశంసా పత్రాలను అందజేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరికీ పెన్సిల్ స్కెచ్‌లను అందించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చీదురాల వెంకటేష్, అల్లి కుమార్, జనగాని కిష్టయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గడ్డం మధుకర్ రెడ్డి, వెళదండి రాజేందర్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ పోలు శివసేన, ఉపాధ్యాయులు నర్సింహులు, సుధాకర్, శ్రీధర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బకాయి బిల్లుల కోసం ప్రజావాణిని ఆశ్రయించిన పెయింటర్.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 28.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,తోగూడెం పంచాయతీ పరిధిలో రాత్రింబవళ్లు కష్టపడి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు రాక, చెల్లించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజావాణి కార్యక్రమంలో ఒక పేద పెయింటర్ కన్నీటిపర్యంతమయ్యాడు. తన కుటుంబం పడుతున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ పినపాక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అధికారులను ఆశ్రయించాడు. తోగ్గూడెం గ్రామ పంచాయతీలో పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి రాంబాబు అనే పెయింటర్ పెయింటింగ్ పనులు పూర్తి చేశాడు. పనులు పూర్తయి చాలా కాలం గడుస్తున్నా అతనికి రావాల్సిన బిల్లుల చెల్లింపులు మాత్రం జరగలేదు. రావాల్సిన డబ్బుల కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయిందని బాధితుడు వాపోయాడు. బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోయాయని, కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రజావాణిలో అధికారుల ముందు దరఖాస్తు సమర్పించి ప్రాధేయపడ్డాడు. సర్పంచ్, స్థానిక నాయకుల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతోనే చివరికి అధికారులనే నమ్ముకుని ప్రజావాణికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తోగ్గూడెం పంచాయతీలో తాను చేసిన పెయింటింగ్ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయించి, తన కుటుంబాన్ని ఆదుకోవాలని రాంబాబు వేడుకున్నాడు. ఈ విషయమై ప్రజావాణిలో వినతిపత్రం స్వీకరించిన అధికారులు, సంబంధిత పంచాయతీ అధికారులతో మాట్లాడి బాధితునికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# భీమారం గ్రామంలో కోతులు, కుక్కల,

**•నివారణకు చర్యలు తీసుకోండి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28:



భీమారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులు, కుక్కలు, పందుల నుండి, గ్రామస్తులకు విముక్తి కల్పించాలని సోమవారం రోజున భీమారం మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భీమారం గ్రామానికి చెందిన యువకులు భీమారం మండల ఎంపీడీవో డి. వీణ, కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా భీమారం గ్రామానికి యువకులు పలువురు, మాట్లాడుతూ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు సమస్యను తీసుకువచ్చిన ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అని, భీమారం మండల పంచాయతీ అధికారి సతీష్ రెడ్డి, వీధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, కాబట్టి వెంటనే మంచిర్యాల జిల్లా ఉన్నతాధికారులు సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా భీమారం మండల ఎంపీడీవో డి. వీణ, మాట్లాడుతూ భీమారం గ్రామంలో కోతులు, కుక్కలు, పందుల వల్ల, భీమారం గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజావాణిలో భీమారం గ్రామస్తులు దరఖాస్తు అందజేశారని, దీనిపై వెంటనే మండల స్థాయిలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సిరిపురం మధుకర్, రా మల్ల రాజ్ కుమార్, గుడి మల్ల నరహరి, సుంకరి సంపత్, రామల్ల గణేష్, మామిడి వెంకటేష్, వేముల సాయి కృష్ణ, పుల్లూరి శ్రీహరి, కొక్కుల రాము, శ్రీరాముల సతీష్, కమ్రుద్దీన్, పాల్గొన్నారు

# స్వర్ణ నంది పురస్కార గ్రహీత హింగే భాస్కర్‌కు ఘన సన్మానం

ఎల్కతుర్తి సెప్టెంబర్ 28(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగే భాస్కర్ వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న రైతు నాయకుడు హింగే భాస్కర్‌ను తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు, రైతులు ఘనంగా సన్మానించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, సమితి సలహాదారు సకినే సుధాకర్, రైతులు ఎర్రబెల్లి రవీందర్, భాష బోయిన కుమారస్వామి యాదవ్, గూడెల్లి రాములు తదితరులు హింగే భాస్కర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు మాట్లాడుతూ..రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న హింగే భాస్కర్‌కు స్వర్ణ నంది పురస్కారం లభించడం రైతు సమాజానికి గర్వకారణమన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ మరింతగా పనిచేస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడులో అభివృద్ధి జోరు.. రేపు ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి పర్యటన

**•గ్రామ పంచాయతీ భవనాలు, విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభాలు రూ.15 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపనలు**

జన సముద్రం న్యూస్ । నల్లగొండ । సెప్టెంబర్ 28:



మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెరుగుతోంది. ఇందులో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మంగళవారం నియోజకవర్గంలోని పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు.
పర్యటనలో భాగంగా చండూరు మండలం జోగుగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు. మునుగోడు మండలం గంగోరిగూడెంలో గ్రామ పంచాయతీ భవనం మహిళా సమాఖ్య భవనాలను బీరెల్లిగూడెంలో గ్రామ పంచాయతీ భవనం మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభిస్తారు.
అదేవిధంగా మర్రిగూడెం మండలం సరంపేట గట్టుప్పల్ మండలం నామాపురంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేయనున్నారు. నారాయణపూర్ మండలం చిమ్మిరియాలలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో రూ.15 కోట్ల విలువైన అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొననున్నారు

# వినాయక ఉత్సవ కమిటీలకు అభినందనలు : సీఐ వెంకటేశ్వరరావు.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 28.



పినపాక మండలంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా ముగియడంపై సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై సురేష్ హర్షం వ్యక్తం చేశారు. వినాయక మండప కమిటీ సభ్యులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖకు సహకరించిన అన్ని వినాయక మండప కమిటీలు, నిర్వాహకులు, యువకులు, స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్లే కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని సీఐ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఇదే విధంగా పోలీసు శాఖకు సహకరించి అన్ని గ్రామాలలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వినయ్ కుమార్‌కు ఆర్థిక సహాయం





కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28

జిల్లెల్ల గ్రామానికి చెందిన గుమ్మకొండ వినయ్ కుమార్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అధైర్యపడవద్దని, అండగా ఉంటానని భరోసా ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు.
కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ అంజి నాయక్,మాజీ సర్పంచ్ జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ పాండుగౌడ్,వెల్దండా మండల దీజ సెల్ అధ్యక్షులు,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,రాజ సెల్ అధ్యక్షులు నాగయ్య,సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య,పోలె అశోక్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్,వార్డు సభ్యులు సునీత ఆనంద్,పాపా,మట్ట శ్రీనివాస్ గౌడ్ ఉప అధ్యక్షులు,బీఆర్ఎస్ యువ నాయకులు ముత్యాల రమేష్,బర్కం గణేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి ఘనంగా పూజలు

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



ఆమనగల్ పట్టణంలోని ప్రేమనగర్ కాలనీలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని వద్ద ఆమనగల్లు మాజీ సర్పంచ్, మార్కెట్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పసుపుల సాయిలు, నాయకులు గంగిశెట్టి చంద్రయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పసుపుల శివ చరణ్, భార్గవ్ ,నిఖిల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి,

**•రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,**

**జన సముద్రం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28, 2026:**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, భోజనం, పారిశుద్ధ్యం, వంటశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను ఆయా జిల్లాల కలెక్టర్లు, నియమిత అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేయాలని, విద్యార్థుల లెర్నింగ్ ఔట్‌కమ్స్ మెరుగుపడేలా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని, 2027 విద్యా సంవత్సరం నాటికి కనీసం 15 నుంచి 20 పాఠశాలలను పూర్తి చేసేలా చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. విద్యార్థులకు అందించే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిన నేపథ్యంలో, పెంచిన సౌకర్యాలు విద్యార్థులకు సక్రమంగా అందేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. పాఠశాలలలో ప్రాథమిక వసతులను అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణ, వంటశాలల పరిశుభ్రత, నాణ్యమైన ఆహార సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహార కలుషిత సంఘటనలు, విద్యార్థుల ఆత్మహత్యాయత్నాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని





సూచించారు. ముఖ గుర్తింపు వ్యవస్థ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా హాజరు నమోదును సమర్థవంతంగా అమలు చేయాలని, ఉపాధ్యాయుల హాజరును క్రమం తప్పకుండా సమీక్షించి, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల హాజరును కూడా కలెక్టర్లు పర్యవేక్షించి, హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, గిరిజన, వెనుకబడిన తరగతులు, అల్ప సంఖ్యాక వర్గాలు, సాధారణ సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, భోజనం, పారిశుద్ధ్యం, ఇతర సౌకర్యాలు, చేపడుతున్న చర్యలను ఒకే సమగ్ర మానిటరింగ్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న కేంద్రీకృత వంటశాలల పనులను వేగవంతం చేసి, నవంబర్ మధ్య నాటికి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల యూనిఫారాల తయారీ ప్రక్రియను వేగవంతం చేసి, అక్టోబర్ 20వ తేదీ నాటికి ప్రస్తుత యూనిఫారాల తయారీ పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన యూనిఫారాలను వచ్చే ఏడాది మే 30 నాటికి సిద్ధం చేసేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలోని కంప్యూటర్ ల్యాబ్‌లను సమీక్షించి, విద్యార్థుల విద్యాభ్యాసానికి పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడాలని తెలిపారు. యు - డైస్ డేటాలో సుమారు 70--80 వేల మంది విద్యార్థులు డ్రాప్ బాక్స్ లో ఉన్న నేపథ్యంలో, సంబంధిత వివరాలను పరిశీలించి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. సమగ్ర శిక్ష, ప్రధానమంత్రి శ్రీ కార్యక్రమాల క్రింద మంజూరైన నిధుల వినియోగాన్ని సమీక్షించి, నిధులు నిర్దేశిత ప్రయోజనాలకు సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు తరచూ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, సరఫరా, విద్యార్థుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వ విద్య, సంక్షేమ కార్యక్రమాల ద్వారా జరుగుతున్న మంచి పనులను ప్రజలకు తెలియజేసేలా సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టం చేసే విధంగా అధికారులతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలకు వివరించి విద్యార్థుల తల్లిదండ్రులలో నమ్మకం కల్పించి ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాలను అధికారుల సమన్వయంతో తరచుగా ఆకస్మిక తనిఖీలు చేపట్టి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సుందిళ్ల రాజయ్య తనకు చెందిన పట్టా భూమి నిషేధిత జాబితాలో ఉందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కవ్వాల్ ఫిషర్మెన్ కో- ఆపరేటివ్ సొసైటీ సభ్యులు తమ సంఘంలో అనర్హులను తొలగించి అర్హత కలిగిన వారికి సభ్యత్వం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం కోమటిచేను గ్రామానికి చెందిన జాడి అనసూర్య తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకున్నానని, కాగా తన దరఖాస్తు కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లిందని, మంచిర్యాల జిల్లాకు మార్పు చేసి పథకం ప్రయోజనం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని





అంబేద్కర్ నగర్ కు చెందిన ఆలేటి భాగ్యలక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం సోమగూడెం ట్యాంక్ బస్తీకి చెందిన భుఖ్య జ్యోతి కాజీపేట ఓపెన్ కాస్ట్ లో తన భూమి కోల్పోయానని, ఎంజాయ్మెంట్ సర్వేలో తన పేరు వచ్చినప్పటికీ కొందరు వ్యక్తులు తన పేరును తొలగించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామానికి చెందిన తౌట సువర్ణ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, రిజిస్టర్డ్ కొనుగోలు దస్తావేజు ద్వారా నేను కొనుగోలు చేసిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన షేక్ తాజుద్దీన్ తమ గ్రామంలోని బస్టాండు సమీపంలో అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించి విద్యుత్ తీగలు తెగిపడడం, అగ్గి రవ్వలు రావడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన నోముల సుప్రజ తాను ఎం పి హెచ్ డబ్ల్యు పూర్తి చేశానని, తనకు చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య కార్యకర్తగా ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన నసీం బేగం తన ఇంటి ప్రాంతంలో పారిశుధ్యం, మురుగు కాలువ శుభ్రతపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన బొడ్డుపల్లి రజిత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై చివరి విడత ఫోటో అప్లోడ్ చేయడం జరిగిందని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అర్హత గల లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక తనిఖీలు,

**•జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28, 2026:**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం అమలు, నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనం సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్ ఎ.సి.పి. లు ప్రకాష్, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఆహార భద్రత శాఖ అధికారి వాసురామ్, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రతి రోజు కనీసం 5 ప్రభుత్వ పాఠశాలలను అధికారులు తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల పరిసరాలను పరిశీలించాలని తెలిపారు. జిల్లాలోని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు, వాటర్ ప్లాంట్లలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.



ఆహార పదార్థాల నాణ్యత, తయారీ ప్రదేశాల పరిశుభ్రత, త్రాగునీటి నాణ్యత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. హోటళ్లు, ఇతర ఆహార సంస్థల తనిఖీలను పోలీస్ శాఖ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సమన్వయంతో నిర్వహించాలని, పరిశుభ్రత ప్రమాణాలు పాటించని హోటళ్లు, ఆహార సంస్థలకు నోటీసులు జారీ చేసి, 15 రోజులలోగా వివరణ సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఆహార నాణ్యత, పరిశుభ్రతకు సంబంధించి ప్రజల నుంచి తరచుగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు ఆహార నాణ్యత, హోటళ్లు, త్రాగునీటి ప్లాంట్లు తదితర అంశాలపై ఫిర్యాదులు చేసేందుకు వీలుగా ఫుడ్ సేఫ్టీ అధికారి ఫోన్ నంబర్, ఫిర్యాదు లింక్‌ను మంచిర్యాల జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు 7981904028 నంబర్ ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించేలా వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేర్లకు నోచుకోని పల్లెలు.. అధికారులు స్పందించాలి.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 28.**



ఊర్లు ఉన్నాయి.. ప్రజలు ఉన్నారు.. కానీ ఆ ఊర్లకు గుర్తింపు తెచ్చే సూచిక బోర్డులు మాత్రం కనిపించని పరిస్థితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలోని పెంటన్నగూడెం, బొమ్మరాజు పల్లి గ్రామాల్లో నెలకొంది. గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ హయాంలో సుమారు రెండు కోట్ల రూపాయలను వెచ్చించి బొమ్మరాజు పల్లి, పెంటన్నగూడెం గ్రామాలకు మణుగూరు - ఏటూరునాగారం ప్రధాన రహదారిని ఆనుకొని ప్రజలు సులువుగా తమ రాకపోకలను కొనసాగించే వీలుగా రహదారి నిర్మాణం చేశారు. ఈ రెండు గ్రామాల ప్రజల రాకపోకల నిమిత్తం నిర్మించిన రహదారికి కూతవేటు దూరంలో ఈ రెండు గ్రామాలకు సంబంధించిన సీతారాంపురం పంచాయతీ కార్యాలయం కూడా ఉంది. సంవత్సరాలు గడుస్తున్నా కూడా కనీసం ఆ రెండు గ్రామాలకు ప్రయాణం చేసే ప్రయాణికులు ఇతర వాహనాలు వారి సౌకర్యార్థం గ్రామాల పేర్లను సూచించే బోర్డులను ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం .గ్రామాల ప్రవేశ మార్గాల్లో ఏర్పాటు చేయాల్సిన పేర్ల బోర్డులు లేకపోవడంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా వచ్చే వారికి గ్రామాల గుర్తింపు కష్టంగా మారుతోంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర ప్రభుత్వ సేవల వాహనాలు కోసమైనా గ్రామం పేరు స్పష్టంగా కనిపించే బోర్డులు లేకపోవడం అధికారులు ఏర్పాటు చేయాలి. ప్రతి గ్రామానికి సరిహద్దులను నిర్ణయించి ఆరంభ , ముగింపు సూచికలను అప్పటి బి.ఆర్.ఎస్ హయాంలో ఏర్పాటు చేశారని, శిథిలావస్థలో ఉన్న వాటిని మరమ్మతులు చేయించి ఉపయోగం లోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, స్థానిక సెక్రటరీ స్పందించి తమ గ్రామాలకు స్పష్టమైన గుర్తింపు కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ: ఎంఈఓ కొమరం నాగయ్య.

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 28.**



పినపాక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ అలివేలు చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు, పాఠశాల పట్ల క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వైఖరిని పెంపొందించేందుకు ఏకరూప దుస్తులు దోహదపడతాయని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ చదువులో రాణించాలని కోరారు. విద్యార్థులకు దుస్తులు అందించడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉచితంగా అందిన యూనిఫాంలను విధిగా ధరించి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ముందుకు సాగాలని సర్పంచ్ అలివేలు కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై అవగాహన కార్యక్రమం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 28.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్ నందు పినపాక, మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓలు, వివిధ శాఖల అధికారులకు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ప్రతి నీటి బిందువును ఒడిసి పట్టుకునే క్రమంలో ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రభుత్వ పథకాలు అమలు కావడానికి అధికారుల పర్యవేక్షణ ఎంత అవసరమో ప్రజల సహకారం అంతే అవసరమని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ నూతన పద్ధతుల్లో నిర్మించుకుంటే భూగర్భ జలాల పెంపుకు దోహదం చేసే విధంగా నిర్మించడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని, ప్రతి 100 మీటర్లకు నూతన పద్ధతిలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేయవచ్చని సూచించారు. వన సంరక్షణ ఎంతో విలువైనదని జనాభా సంఖ్య విపరీతంగా పెరుగుతున్న మూలాన కలుషిత వాతావరణం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వీటిని అరికట్టాలంటే వృక్షాలను పెంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రతి పంచాయతీలో స్థానిక సెక్రటరీ సహాయంతో ప్రజల అవసరాలు, ఓటర్ల వివరాలు, గ్రామంలోని సమస్యలను గుర్తించటం వాటన్నిటిని పరిష్కరించే దిశగా అధికారుల సహకారంతో ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తద్వారా ఎన్నుకున్న ప్రజలకు, ఇచ్చిన వాగ్దానాలకు న్యాయం చేసేవారు చేసిన వారు అవుతారని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికతో, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

# భగత్ సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

**మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా:**





జగిత్యాల పట్టణంలోని మోచి బజార్‌లో భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో చిన్న వయసులోనే భగత్ సింగ్ చూపిన నిబద్ధత, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరవింద్, భానుతేజ, సన్నీ, నాయకులు శేఖర్, పవన్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**●మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందజేత**

బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్,
ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎస్డబ్ల్యూడీ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ , ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు.

హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే పేద, సామాన్య ప్రజలకు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి వారి చేత ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

ప్రభుత్వం తరఫున అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ శాశ్వత నిర్మాణాలతో, అన్ని సౌకర్యాలతో క్యాంటీన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు.

ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమీపంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు.



మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని మంత్రి కోరారు.

ప్రభుత్వం మహిళా సంఘాలకు గతంలో రూ.5 లక్షల వరకు అందించిన వడ్డీలేని రుణ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచిందని వివరించారు.

గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందని చెప్పారు.

మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్లు నిర్వహించడంతో పాటు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కూడా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే 600 బస్సులకు మహిళలను యజమానులను చేసిందని మంత్రి చెప్పారు. పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా సంఘాలకు ఈ అవకాశాలను విస్తరించాలనే ఆలోచన ఉందని మంత్రి తెలిపారు.

హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించేందుకు అర్హత ఉన్న సంఘాలను గుర్తించి, 100 శాతం రీపేమెంట్ సామర్థ్యం ఉన్న మహిళా సంఘాలకు అవకాశం కల్పించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ని మంత్రి కోరారు .అదేవిధంగా బీసీ, మైనారిటీ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కుట్టు మిషన్లను అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలకు కుట్టు మిషన్లతో పాటు అవసరమైన శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. మంచి సాంకేతికత కలిగిన నాణ్యమైన కుట్టు మిషన్లను అందించేలా నిర్ణయం తీసుకున్నాం. అర్హత ఉన్న మహిళలు సెప్టెంబర్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలు కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలి.

కుటుంబాన్ని ఆర్థికంగా నడిపించే శక్తి, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మహిళలకు రావాలన్నారు.

మహిళల ఆర్థిక సాధికారతే కుటుంబ సాధికారతకు, తద్వారా సమాజ అభివృద్ధికి పునాదని పేర్కొన్నారు.

అందుకే మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వారికి వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలు, శిక్షణ, కుట్టు మిషన్లు, క్యాంటీన్లు, బస్సులు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి అక్కచెల్లెమ్మ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని, స్వయం సమృద్ధి సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

# 2029 ఎన్నికల్లోగా మంగళగిరిలో ప్రతి గడపకు తాగునీటి కనెక్షన్!

**●భూగర్భ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్ కూడా పూర్తి చేస్తాం**

**●వచ్చే ఏడాది వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం**

**●స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి**

**●మూడో విడత పట్టాల పంపిణీలో మంత్రి నారా లోకేష్**



మంగళగిరిలో 2029 ఎన్నికల లోపు ప్రతి గడపకి తాగునీటి కనెక్షన్, అండర్ గ్రౌండ్ గ్యాస్ కనెక్షన్, భూగర్భ డ్రైనేజి పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా, ఆనాడు ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నానని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి రీశ్రీనివాస కన్వెన్షన్స్ లో మన ఇల్లు -- మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా 372మందికి శాశ్వత పట్టాలు, పిఎంఎవై మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రి ఇక్కడ ప్రజల దశాబ్దాల కల. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎవ్వరూ ఊహించని రీతిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఆసుపత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. వచ్చే సంవత్సరం మొదటి మూడు నెలల్లో ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రజలకి అంకితం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. మహానాడు కట్టకి రిటైనింగ్ వాల్, భూగర్భ డ్రైనేజి, తాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం కావాలని ఎన్నికల సమయంలో అడిగారు. వాటిని ప్రణాళికా బద్ధంగా చేపట్టి, పూర్తి చేస్తాం అని చెప్పారు

**రూ.2వేల కోట్ల ఆస్తి పంపిణీ చేశాం**

2019 ఎన్నికల సమయంలో అనేకమంది నాయకులు మంగళగిరి ప్రజల ఇంటిపట్టాల సమస్యపై హామీ ఇవ్వాలని నన్ను కోరారు. ఆనాడు సమస్య అర్థం కాకపోవడంతో నేను హామీ ఇవ్వలేకపోయా. గత ఎన్నికల్లో గడపగడపకు వచ్చినపుడు దశాబ్దాలుగా ఇక్కడే జీవిస్తున్న వారితో మాట్లాడాక సమస్య అర్థమైంది. సొంత ఇల్లు ఒక ఎమోషన్. కుటుంబమంతా చెమటోడ్చి కష్టపడి ఇల్లు కట్టుకున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు ఆ ఇల్లు మీది కాదు, రేపు మాపో ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని ప్రతిక్షణం భయపెట్టే పరిస్థితి ఆనాడు ఉండేది. దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే ఆనాడు నేను హామీ ఇచ్చారు. మూడోవిడత సుమారు 400 మందికి శాశ్వత పట్టాలు కల్పిస్తున్నది మీ కూటమి ప్రభుత్వం అని మంత్రి తెలిపారు. బట్టలు పెట్టి పసుపు,కుంకుమలతో పట్టాలు ఇస్తానని ఆనాడు ఇచ్చిన హామీ ఈరోజు నిలబెట్టుకుంటున్నా. మొదటి విడతలో 3,002, రెండోవిడతలో 2,670, మూడోవిడతలో 388 పట్టాలు కలిపి మొత్తం సుమారు రూ.2వేల కోట్ల విలువ ఆస్తికి ప్రజలకు శాశ్వత హక్కులు కల్పించింది ప్రజాప్రభుత్వం.

**రాష్ట్రానికి దిక్సూచిగా మంగళగిరి మోడల్**

మంగళగిరి మొదటిపెట్టిన ప్రక్రియ ఈరోజు యావత్ రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోంది. మంగళగిరిలో పట్టాల సమస్యను నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్ లో ఈ సమస్య ఎక్కడున్నా పరిష్కరించాల్సి ఉందని ఆయన నాతో చెప్పారు. అధికారులు, నాయకుల కనీసం ఒక్క గ్లాసు మంచినీరు కూడా తీసుకోకుండా ఇళ్లకు వెళ్లి వివరాలు తీసుకున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మేమంతా ఒక పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేస్తున్నాం. మంగళగిరిలో వేసిన పునాది ఆంధ్ర రాష్ట్రానికి దిక్సూచిగా మారింది. ఇటీవల విశాఖపట్నంలో 29వేల పట్టాలను ప్రజాప్రభుత్వం ప్రజలకు అందించింది. త్వరలో విజయవాడలో కూడా మరో 24వేలమందికి అందించబోతోంది. ఇది గౌరవ ముఖ్యమంత్రి గారికి పేదల పట్ల ఉన్న కమిట్ మెంట్.

**దేశంలోనే ఆదర్శంగా నిడమర్రు స్కూలు**

ఇంకో పక్కన విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చా. కానీ సొంత నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఏదోఒకటి చేయాలన్న ఉద్దేశంతో నిడమర్రు స్కూలును భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తీర్చిదిద్దటం జరిగింది.

మొన్న మంగళగిరిలో ఒక కార్యక్రమానికి వెళితే నిడమర్రు స్కూలులో వారి బిడ్డకు సీటు కావాలని నాతో గొడవపడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ మంగళగిరి నుంచే మొదలైంది..

**నాపై ఉంచిన నమ్మకానికి రుణం తీర్చుకుంటా**

మంగళగిరి ప్రజలకి అన్ని రకాలుగా అండగా నిలబడాలి, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. 2019-24లో సొంత నిధులు ఖర్చుపెట్టి మంగళగిరి ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశా. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ పనులు మేము ఆపలేదు. ఇంకా మెరుగ్గా ముందుకు తీసుకెళు న్నాం. మీరు నాపై ఉంచిన నమ్మకానికి మీ రుణం తీర్చుకుంటున్నా. ఈ కార్యక్రమంలో ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, రూరల్ అధ్యక్షుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, మానవ హక్కుల కోసం కలంతో పోరాడిన మహోన్నత వ్యక్తి మహాకవి గుర్రం జాషువా

**●ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్**

భావకవిత్వం ఉప్పొంగుతున్న కాలంలోనే సామాజిక స్పృహను జోడించి, అణగారిన వర్గాల వేదనలను తన పద్యాలుగా మలచిన అరుదైన ప్రజాకవి గుర్రం జాషువా అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ గుర్రం జాషువా 131వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహాకవి గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ వేడుకల్లో భాగంగా తెలుగు సాహిత్య వికాసానికి, మనుగడకు, పరిరక్షణకు విశేష కృషి చేసిన ప్రముఖ సాహితీవేత్తలు షేక్ కరీముల్లా, డాక్టర్ జాలాది విజయకుమారి, విల్సన్ రావు కొమ్మవరపు, గడ్డం ఈశ్వరమ్మలకు 'కవిసామ్రాట్ గుర్రం జాషువా కవికోకిల సాహితీ పురస్కారం' కింద రూ. 50,000 నగదు ప్రోత్సాహకం, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, సామాజిక అసమానతలపై తన కలంతో పోరాడి, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి తన సాహిత్యం ద్వారా స్వరం అందించిన మహోన్నత వ్యక్తి గుర్రం జాషువా. నాటి కాలంలోనే మానవ హక్కులు, సమానత్వం కోసం ఆయన తన గబ్బిలం, ఫిరదౌసి తదితర కవితల ద్వారా సమాజాన్ని చైతన్యవంతం చేశారు. అంటరానితనాన్ని ఎదుర్కోవడానికి అక్షరాన్ని ఆయుధంగా మలచుకున్న ధీశాలి ఆయన. ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి కవికోకిల గుఱ్ఱం జాషువా కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డారు.. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారు. విశ్వ కవి సామ్రాట్ జాషువా బాటలోనే నడుస్తూ ఆయన ఆశయ సాధనకు, సమసమాజ నిర్మాణానికి మనమంతా కృషి చేయాలి.



ఈ రోజు పురస్కారాలు అందుకున్న నలుగురు సాహితీమూర్తుల కృషి అనన్యసామాన్యం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కళలకు, కళాకారులకు, కవులకు పెద్దపీట వేస్తూ మన సాంస్కృతిక వైభవానికి పునర్జీవం పోస్తోంది. ఎందరో మహానుభావుల జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలుగా నిర్వహిస్తూ వారి ఆశయాలను భవిష్యత్ తరాలకు అందిస్తున్నాము" అని పేర్కొన్నారు. నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ.. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో పద్యాలను రచించిన మహాకవి గుర్రం జాషువా అని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేష్ ల కృషితో రాష్ట్రంలో సాంస్కృతిక రంగానికి సువర్ణయుగం వచ్చిందన్నారు. ఇటీవలే బోయి భీమన్న అవార్డులు అందించామని, త్వరలోనే కందుకూరి పురస్కారాలతో పాటు నంది నాటకోత్సవాలు, నంది అవార్డులను కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జున రావు పలువురు ప్రముఖులు, సాహితీ ప్రియులు మరియు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు భగత్‌సింగ్ 119వ జయంతి ఘనంగా నిర్వహణ




**చింతపల్లి, సెప్టెంబర్ 28 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయం ఉజ్జిని నారాయణరావు భవన్‌లో విప్లవ వీరుడు భగత్‌సింగ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షుడు మీడిదొడ్డి రామకృష్ణ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తన యౌవనాన్ని, జీవితాన్ని త్యాగం చేసిన అమర విప్లవ వీరుడు భగత్‌సింగ్ భారత యువతకు చిరస్థాయి స్ఫూర్తి అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో పోరాడిన ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షుడు బాధ రాజు, ప్రధాన కార్యదర్శి ఎదుల్ల వెంటరత్నం, బినమోని వెంకటేష్, గనిపల్లి జితేందర్, ఐతగోని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడాల కవిత నియామకం

**జగిత్యాల జిల్లా (జన సముద్రం న్యూస్) :**



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మామిడాల కవితను నియమించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతున్న కవితకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మామిడాల కవిత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బీజేపీ మహిళా మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేసే దిశగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని కవిత పేర్కొన్నారు.

# భగత్ సింగ్ త్యాగాన్ని ,దేశభక్తిని ఆదర్శంగా తీసుకోవాలి.

## -దేశం గర్వించే అమర వీరుడు భగత్ సింగ్.

## -కుందుర్పి కొండ సాక్షిగా భగత్ సింగ్ కు ఘన నివాళులు.

**కుందుర్పి, సెప్టెంబర్ 28 (జనసముద్రం న్యూస్):**



స్వతంత్ర సమరయోధుడు ప్రఖ్యాత ఉద్యమకారుడు భగత్ సింగ్ చేసిన త్యాగము ,దేశభక్తిని నేటి ప్రజలు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో దేశం గర్వించే అమర వీరుడు షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలును ఘనంగా స్థానిక రామస్వామి ఆలయం వద్ద జరిగాయి. కుందుర్పి కొండ నేపథ్యంలో పట్టణ ప్రధాన కూడలిలో సిపిఐ నాయకులు,ఎఐవైయఫ్ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ మ్యాప్, భగత్ సింగ్ చిత్రంతో కూడిన బ్యానర్ ను ఏర్పాటు చేశి చేత బూని నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ త్యాగాన్ని, దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ,ఎఐవై ఎఫ్ ,మండల నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాల సాధనకు పోరాడాలి

## :-డిండి ఏఐవైఎఫ్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28: డిండి :-**




నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కేంద్రంలోని సిపిఐ ప్రజాభవన్లో సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాంపల్లి ప్రవీణ్,ఎల్మినేటి నరేష్ లు షాహిద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలందరికి షాహిద్ భగత్ సింగ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,స్వాతంత్ర పోరాటంలో తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ఉరికంబాన్ని ముద్దాడిన గొప్ప విప్లవ వీరుడు,బ్రిటిషర్ల గుండెల్లో గుబులు పుట్టించిన ధీరుడు భగత్ సింగ్ అని గుర్తు చేశారు. ఆ మహనీయుడు కళలుగన్న ఆశయల సాధన కోసం నిత్యం పోరాడుతామని,భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేసే వరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. యువత అవినీతిపై పోరాటాలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు జంగిలి కొండల్,అరుణ్,చింటూ,జంగయ్య,తిర్పత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వినయ్ కుమార్‌కు ఆర్థిక సహాయం




**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**

జిల్లెల్ల గ్రామానికి చెందిన గుమ్మకొండ వినయ్ కుమార్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గారు ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

అధైర్యపడవద్దని, అండగా ఉంటానని భరోసా ఇచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ అంజి నాయక్,మాజీ సర్పంచ్ జంగయ్య,మాజీ ఉపసర్పంచ్ పాండుగౌడ్,వెల్దండా మండల దీజ సెల్ అధ్యక్షులు,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,రాజ సెల్ అధ్యక్షులు నాగయ్య,సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య,పోలె అశోక్, వార్డు సభ్యులు ముత్యాల నరేష్,వార్డు సభ్యులు సునీత ఆనంద్,పాపా,మట్ట శ్రీనివాస్ గౌడ్ ఉప అధ్యక్షులు,బీఆర్ఎస్ యువ నాయకులు ముత్యాల రమేష్,బర్కం గణేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాలు




**జనసముద్రం న్యూస్ 28/9/2026**

అమడుగూరు,సేవా వారోత్సవాల్లో భాగంగా ఈరోజు అమడుగూరు మండలం తుమ్మల గ్రామంలోని కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో పోషణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించే లక్ష్యంతో కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకే ఈ సందర్శనలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు అందిస్తున్న బాలామృతం, చిక్కీలు, కోడిగుడ్లను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారంపై ప్రజలు అవగాహన పెంచుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని సన్మానించారు. తక్కువ వేతనాలతో గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న చిరు ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వాలకు మంచి పేరు వస్తుందని, వారు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తే ప్రభుత్వానికి మరింత మంచి పేరు వస్తుందని అభినందించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగాదేవి సేవా వారోత్సవాల జిల్లా కో-కన్వీనర్ మేకల శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్ హైదరవలి, తుమ్మల స్కూల్ కమిటీ అధ్యక్షుడు జయరాములు, శ్రీనివాసులు, అంగన్వాడీ సిబ్బంది జ సరళమ్మ, P N సవిత , లక్ష్మీదేవి అశ్వినం అశ్వినమ్మ ,బేబీ, నిర్మల ,అరుణజ్యోతి పాల్గొన్నారు.

# అక్టోబర్ 1నఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపికలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 28:**

ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో ఒంటిమిట్ట మండల స్థాయి క్రీడా ఎంపికలు అక్టోబర్ 1న కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల క్రీడా నిర్వాహకులు తెలిపారు. అండర్-14, అండర్-17 బాలబాలికలకు ఈ ఎంపికలు నిర్వహించనున్నారు.

వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, చెస్, యోగా, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ క్రీడల్లో క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు.

మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాలలకు చెందిన క్రీడాకారులతో పాటు వారి వయసు ధ్రువీకరణ పత్రాలను తీసుకుని అక్టోబర్ 1న ఉదయం 9 గంటలకు కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రిపోర్టు చేయాలని కోరారు. ఈ ఎంపికలను మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య (ఎస్ఏ పీఈ), మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య, న్యూ మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబేద్కర్ పర్యవేక్షించనున్నారు.

# జనసముద్రం వార్తకు స్పందన

## విలేజ్ క్లినిక్ ప్రాంగణం శుభ్రం


బార్ అవతారం ఎత్తిన విలేజ్ క్లినిక్

•కాళీపట్నం వెస్ట్‌లో గాడితప్పుతున్న గ్రామస్తుల ఆరోగ్యం

•వైద్య సేవలు అందించాల్సిన విలేజ్ క్లినిక్ పరిస్థితిపై ఆరోపణలు

మొగల్తూరు సెప్టెంబర్ 17 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

అధికారుల పర్యవేక్షణ ఏది?



**మొగల్తూరు సెప్టెంబర్ 28**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు మండలం కాళిపట్నం వెస్ట్ గ్రామం వంతెన సమీపంలో ఉన్న విలేజ్ క్లినిక్ ప్రాంగణం బార్ అవతారం ఎత్తిందంటూ ఇటీవల జిల్లా రిపోర్టర్ ధనుంజయ్ ద్వారా “జనసముద్రం” పత్రికలో ప్రచురితమయిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. కథనంపై స్పందించిన అధికారులు క్లినిక్ ప్రాంగణాన్ని పరిశీలించి, అక్కడ పేరుకుపోయిన చెత్తా చెదారం, ఇతర వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన విలేజ్ క్లినిక్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా క్లినిక్ పరిసరాల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని వారు కోరుతున్నారు.

# ఏపీ రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ గా పుట్టి శివ బాబు నియామకం

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 28;**

అమరావతి పార్టీ ఏపీ లీగల్ సెల్ అడ్వైజర్ గా పుట్టి శివ బాబు ను నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శివ బాబు శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.


పుట్టి శివ బాబు,
అమరావతి పార్టీ ఏపీ రాష్ట్ర లీగల్ అడ్వైజర్.

# సినియర్ జర్నలిస్ట్ కోదండ గారి సేవలకు ప్రశంసలు జల్లు సెల్యూట్

- ఆ పాత్రికేయుడు కృషి అనిర్వచనీయం.
- ఇలాంటి జర్నలిస్ట్ కు ఉత్తమ అవార్డుకు రావాల్సిందే ఆశాభావం.
- ఆయన మలచిన వార్తలుకు ఎవరైన పిదాకావాల్సిందే.
- సినీయర్ జర్నలిస్ట్ అనేక ప్రజలచే ఘన సన్మానాలు.
- తన 26ఏళ్ళు అనుభవంలోను ఏలాంటి మచ్చలేని నిష్కలంకుడు.
- త్రికరణ శుద్ధిగా విధులకు న్యాయం...



**అనంతపురం, సెప్టెంబర్,28, జన సముద్రం న్యూస్ :.**

విధినిర్వహణలో నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం, జర్నలిజం అంటేనే నిజాయితీ అని చాటిచెప్పే వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ బి. కోదండ రాములు వారు. తన 26 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో పాత్రికేయ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. జర్నలిజంను ఎర్నలిజం అవుతున్న తరుణంలో నైతికత విలువలకు కట్టుబడి ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా, కేవలం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న తీరుకు ప్రతి ఒక్కరూ ఆయన సేవలను ప్రశంసించి సెల్యూట్ చేస్తున్నారు.అనంత జిల్లా కళ్యాణ దుర్గం తాలూకా,కుందుర్పి గ్రామం. కుందుర్పి మండలంలోని ప్రతి గ్రామ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, భక్తి ఆధ్యాత్మికం కార్యక్రమాలను ప్రపంచానికి చాటడంలో కోదండ వారి కృషి అనిర్వచనీయం. ఆంధ్రజ్యోతి, విశాలాంధ్ర, జన సూర్య, స్టార్ ప్రభ,విజయనేత్ర, అక్షరం, మనం వంటి ప్రముఖ దినపత్రికలలో ఆయన అందిస్తున్న విశేష కథనాలు జర్నలిజం రంగానికే వన్నె తెస్తున్నాయి. యువ జర్నలిస్టులకు ఆయన ఒక స్ఫూర్తి, ఒక గురువు.

ఇలాంటి నిబద్ధత గల జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు రావాలని ప్రజలు,సహచర జర్నలిస్ట్ లు, ప్రముఖులు కోరు కుంటున్నారు. ఆయన సేవలకు ఇది కనీస గుర్తింపు అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అయన మలిచిన అనేక కథనాలుతో జిల్లా, మండల అధికారులును కదిలించాయి.

అనేక ప్రజాహిత సమస్యలు పరిష్కారానికి నోచుకొన్నాయి.అయన మలిచిన వార్త కథనాలకు పిడికిలి బిగించి సెల్యూట్ చేయాల్సిందే. విధిలో నా తరహాలోనే పాత్రికేయ వృత్తిలో నిబద్ధతతో విలువలుతో కోదండ కొనసాగినారు. అందుకే ఈ ప్లాట్ ఫారం మిద మంచి గుర్తింపు ఉందని, మిరు అజాత శత్రువు అని ప్రశ్నంశలుతో మికు నా అబినందనలును కుందుర్పి విశ్రాంతి మాజీ యంపిడిఓ , వెంకటేశ్వర రావు చరవాణి ద్వారా సోమవారం తెలియజేశారు. విశ్రాంతి పొందిన మాజి యంపిడిఓ వెంకటేశ్వర రావుచే ప్రశంసలు కోదండ అందుకోవడం నీతినీజాయితిని నిదర్శనం అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఏదిఏమైనా జర్నలిజం రంగానికి పరిమితమై అనునిత్యం నూతన ఆలోచనలతో సమాజంకు భిన్నమైన కథనం అందించాలని ప్రయత్నంచే ప్రజాశేయస్సుకే పాటు పడుతున్న కోదండ వారికి జర్నలిస్ట్ లోకం తరపున సెల్యూట్ చేస్తున్నారు పలువురు పాత్రికేయులు పౌరులు .

# స్థానిక ఎన్నికల్లో జనసేన జెండా ఎగరడమే లక్ష్యం

- అనంతగిరిలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెట్టి చిరంజీవి ఆధ్వర్యంలో విస్తృత సన్నాహక సమావేశం
- ఆశావాహులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన బలిజ కోటేశ్వరరావు పడాల్
- గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తాం: మండల అధ్యక్షుడు చిట్టం మురళి





**అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో పార్టీకి బలమైన పునాది నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అరకు నియోజకవర్గ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చెట్టి చిరంజీవి పిలుపునిచ్చారు.

ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా నాయకులు, కార్యకర్తలు, ఆశావాహులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

అరకు నియోజకవర్గ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చెట్టి చిరంజీవి ఆధ్వర్యంలో, అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిట్టం మురళి అధ్యక్షతన మండల కేంద్రంలో విస్తృత స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల సమన్వయ కమిటీ సభ్యులు బలిజ కోటేశ్వరరావు పడాల్ ముఖ్యంగా హాజరై నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ పరిస్థితి, ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులు, నాయకులుకార్యకర్తల సమన్వయం, ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహుల సన్నద్ధత వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఎన్నికల కోసం కాదు... ప్రజల కోసం పనిచేయాలి

ఈ సందర్భంగా బలిజ కోటేశ్వరరావు పడాల్ మాట్లాడుతూ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు ఇప్పటి నుంచే తమ గ్రామాల్లో ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు.“ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజల వద్దకు వెళ్లే నాయకత్వం కాకుండా.. ప్రజల సమస్య ఉన్న ప్రతిసారి వారి పక్కన నిలిచే నాయకత్వాన్ని గ్రామాల్లో నిర్మించాలి” అని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలకు అందుబాటులో ఉండటం ద్వారా గ్రామాల్లో జనసేనపై విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందన్నారు. వ్యక్తిగత ఆశలు, పదవుల కంటే పార్టీ బలోపేతం, ప్రజా సేవ, క్రమశిక్షణ, సమన్వయమే ప్రధానమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పార్టీ తీసుకునే నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, అభ్యర్థులంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో జనసేన జెండా మరింత బలంగా ఎగరాలంటే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కోరారు.

ప్రతి గ్రామంలో జనసేన బలం కనిపించాలి: చిట్టం మురళి

అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిట్టం మురళి మాట్లాడుతూ, అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగానే గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.“ప్రతి గ్రామంలో జనసేన కార్యకర్త ప్రజలకు కనిపించాలి.. ప్రతి సమస్యలో జనసేన గొంతు వినిపించాలి.. ప్రజల కష్టాల్లో జనసేన అండగా నిలవాలి” అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మురళి తెలిపారు. అనంతగిరి మండలంలో జనసేనకు ఉన్న క్షేత్రస్థాయి బలాన్ని మరింత విస్తరించడంతో పాటు, ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు, వీర మహిళల మధ్య సమన్వయాన్ని మరింత పెంచి ఎన్నికలకు పటిష్టమైన కార్యాచరణతో సిద్ధమవుతున్నామని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలను కేవలం పదవుల కోసం జరిగే ఎన్నికలుగా కాకుండా గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా సేవకు మరింత బలమైన వేదికగా చూడాలని మురళి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలపై నిరంతరం స్పందించే నాయకత్వాన్ని గ్రామస్థాయిలో నిర్మించడమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి జనసైనికుడు తన గ్రామాన్ని ఒక బాధ్యతగా తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంతో అనంతగిరి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలకు పార్టీ నాయకత్వం మరింత వేగం పెంచినట్లు అయింది. గ్రామాల వారీగా పార్టీ బలాన్ని అంచనా వేయడం, ప్రజా సమస్యలను గుర్తించడం, ఆశావాహులను సమన్వయం చేయడం, కార్యకర్తలను ఎన్నికలకు సన్నద్ధం చేయడం వంటి అంశాలపై నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

జనసేన సిద్ధాంతం ప్రజా సేవ, జనసేన లక్ష్యం గ్రామస్థాయిలో బలోపేతం, ఎన్నికల దిశ సమన్వయంతో ముందడుగు అనే నినాదంతో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గం ఐటీ ఇంచార్జీ దండుసేన నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మధుసూదన్ రావు, అనంతగిరి మండల ఉపాధ్యక్షులు కూర రమేష్, ప్రవీణ్ కుమార్, మండల వీర మహిళ రత్నప్రియ, కార్యదర్శులు లక్ష్మణ్, సంజీవ్ రావు, బుజ్జిబాబు, మండల నాయకులు కార్యదర్శి మధుతో పాటు పలువురు జనసైనికులు, ఎన్ఆర్ పురం పంచాయతీ అధ్యక్షులు గడయ్య కివర్ల పంచాయతీ కర్రీ శేషు పినకోట పంచాయతీ నాయకులు దేముడు, జీనాబాడు పంచాయతీ నాయకులు జమ్మ రాజు ప్రసాద్ ఎగువశోభ పంచాయతీ నాయకులు రామారావు వీర మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేరుపాలెంలో ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి 57వ వార్షికోత్సవం

- అంగరంగ వైభవంగా ఊరేగింపు..
- భారీ అఖండ అన్న సమారాధన
- రూ.1,10,000కు స్వామివారి లడ్డూ ప్రసాదం సొంతం చేసుకున్న మాజీ ఎం.పీ.పీ. సత్తినేని మోహనరావు




**మొగల్తూరు, సెప్టెంబర్ 28**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సెంటర్‌లో కొలువైన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం నందు 57వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

వినాయక నవరాత్రుల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్వామివారి ఉత్సవవిగ్రహంతోభక్తిశ్రద్ధలతోఘనంగాఊరేగింపుని ర్వహించారు. అనంతరం భారీ అఖండ అన్న సమారాధన ఏర్పాటు చేయగా పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వామివారి లడ్డూ ప్రసాద వేలంలో మాజీ ఎంపీపీ సత్తినేని మోహనరావు రూ. 1,10,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ వేడుకల నిర్వహణ కమిటీ చైర్మన్ కొత్తపల్లి రమేష్ నాయుడు, కమిటీ సభ్యులు బల్ల నాగేశ్వరరావు, బల్ల బాల శ్రీను, బల్ల బాబులు, బల్ల బుజ్జి, బల్ల సూరిబాబు, ఇనుకొండ కాశీ, ఇనుకొండ నాగరాజు, ఇనుకొండ రాంబాబు, లింగం కృష్ణ, ఆగిశెట్టిబుల్లబ్బాయ్, మేళం బన్ను, కటికల బాబులు, బల్లసత్తిపండు, చల్లా బుజ్జి నాయుడు తదితరులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# నర్సరావుపేట ఎంపీ అభ్యర్థిగా కొమ్మ రవిరాజు నియామకం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 28;**
అమరావతి పార్టీ నర్సరావుపేట ఎంపీ అభ్యర్థిగా కొమ్మ రవిరాజు ను అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా రవిరాజు తన నియామకానికి కృషి చేసిన శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి, సమానత్వం, సమగ్ర సంక్షేమమే అమరావతి పార్టీ లక్ష్యమని రవిరాజు అన్నారు.



కొమ్మ రవిరాజు,
అమరావతి పార్టీ నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి.

# అమరావతి పార్టీ ఏపీ అధికార ప్రతినిధిగా నిర్మలా జ్యోతి



దుగ్గెంపూడి నిర్మలా జ్యోతి,
అమరావతి పార్టీ ఏపీ అధికార ప్రతినిధి.

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 28;**
అమరావతి పార్టీ ఏపీ అధికార ప్రతినిధిగా దుగ్గెంపూడి నిర్మలా జ్యోతి ని నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆమె శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జూపల్లి గ్రామంలో ఘనంగా గ్యార్మి ఉత్సవాలు

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 28;**
జూపల్లి గ్రామంలో నిర్వహించిన గ్యార్మి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్యార్మి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామ ప్రజలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని, వారి అప్యాయతను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్టరామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ అంజి నాయక్,సర్పంచ్ అనూష జగపతి,ఉప సర్పంచ్ రియాజ్,వెల్దండా మండల అధ్యక్షులు,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,అధ్యక్షులు నాగయ్య,సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య,పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్,పాపా,మట్ట శ్రీనివాస్ గౌడ్ ఉప అధ్యక్షులు,బర్కం గణేష్,శ్రీను,వార్డు సబ్యులు షబీర్,శివ
గ్రామ పెద్దలుsk బాలామియా,మైబు యాదవ్, దేరంగుల శ్రీరాములు,బిక్క్షపతి,తాజ్ బాయ్, సిరజ్,అజ్జు బాయ్,సత్యం యాదవ్ ప్రశాంత్,షఫీ తదితరులు పాల్గొన్నారు..

# నేడు (మంగళవారం) ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన

**నెల్లూరు జిల్లా, సెప్టెంబర్ 28 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
ఈ నెల 29న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జిల్లా పర్యటన ఖరారైంది. నెల్లూరు జిల్లాలో . ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం 1.15 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 2.15 గంటలకు నెల్లూరు జిల్లా, వరికుంటపాడు మండలం రామాపురంగ్రామంలోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 2.15 నుంచి 2.30 గంటల వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతారు. అనంతరం 2.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 2.35 గంటలకు వరికుంటపాడు మండలం కాకొల్లువారిపల్లి గ్రామానికి చేరుకుంటారు.
2.35 నుంచి 3 గంటల వరకు కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డుపై నడుస్తూ పరిశీలించడంతో పాటు, కంకర రోడ్డుపై ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొంటారు.
3 గంటలకు కాకొల్లువారిపల్లి నుంచి బయలుదేరి 3.05 గంటలకు రామాపురం గ్రామంలోని కార్యక్రమ వేదికకు చేరుకుంటారు. 3.05 నుంచి 5.20 గంటల వరకు అక్కడ నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.
సాయంత్రం 5.20 గంటలకు కార్యక్రమ వేదిక నుంచి బయలుదేరి 5.25 గంటలకు రామాపురం హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 5.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 6.30 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# చెత్త నుండి సంపద -ఎంపీడీవో సుజాతమ్మ







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్,, సెప్టెంబర్ 28:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెత్త నుండి సంపత్ సృష్టించడానికి కృషి చేస్తుందని ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మ పేర్కొన్నారు సోమవారంనరవకాటిపల్లి,కొత్త మాధవరం మరియు కొండమాచుపల్లి , గంగపేరూరు, పెన్నపేరూరు గ్రామ పంచాయతీల నందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును ఎం .పి.డి.ఓ సుజాతమ్మ మరియు డిప్యూటీ ఎం. పి. డి. ఓ చలపతి పరిశీలించడం జరిగినది.

# ఆదరణ లేని వృద్ధురాలికి ప్రజాసేవా సంఘం అండ

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ సెప్టెంబర్ 28 / ద్వారకా తిరుమల**
ఆదరణ లేకుండా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వృద్ధురాలికి ఎన్‌సీఆర్ఎస్ ప్రజాసేవా సంఘం అండగా నిలిచింది.వృద్ధురాలి పరిస్థితిని తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు మానవత్వంతో స్పందించి ఆమె ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అవసరమైన బియ్యం, పండ్లు, కూరగాయలు తదితర నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాలు అందజేసి ధైర్యం కల్పించారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాసేవా సంఘం అధ్యక్షులు మానుకొండ రాజశేఖర్, కార్యదర్శి తాడేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. "ఆదరణ లేని వృద్ధులకు మేమున్నాం" అనే భరోసాను సంఘం అందించడంపై పలువురు అభినందించారు.



# ఇందిరమ్మ, సుందరయ్య కాలనీల సమస్యలు పరిష్కరించాలి

**- కలెక్టరేట్ వద్ద ప్లకార్డులతో నిరసన.. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం**
**- డాక్టర్ షేక్ మహబూబ్ వలి**

**మార్కాపురం, సెప్టెంబర్ 28 (జన సముద్రం న్యూస్)**
ఇందిరమ్మ, సుందరయ్య కాలనీలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ.. దశాబ్దాలు గడుస్తున్నా ఇందిరమ్మ, సుందరయ్య కాలనీల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా అక్కడ నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరారు.
కాలనీలలో సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, రవాణా సౌకర్యాలు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పరిస్థితి నెలకొందన్నారు.
జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి విజ్ఞప్తి చేశారు.







ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా కాలనీవాసులతో పాటు మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, షేక్ బాజీ వలి, బేతం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు...

# తుపాను ప్రభావంవలన కొండ చర్యలు విరిగి పడినప్పుడు

**- జాతీయ రహదారిపై సమస్యలు.**
**- ఇంకా పూర్తి కాని సాయక చైర్యలు**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 28**
అల్లూరి జిల్లా కొయ్యూరు ప్రాంతంచింతలపూడిటూ కొయ్యూరు వెళ్లే జాతీయ రహదారి516ఈ పై/కొండచరియలుసమస్యకారణంగావాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతపరిధిలోని జాతీయ రహదారిపై వాహనాలరాకపోకలకుఅంతరాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళల్లో ప్రమాదాల ముప్పు ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




రహదారి సమస్యను సంబంధిత అధికారులు, హైవే నిర్వహణ సంస్థ వెంటనే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.
సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
ప్రజలు/వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులు, ప్రమాదంజరుగ కుండా ,అధికారులు లేదా హైవే సంస్థ స్పందన ఉండాలని ,ప్రజలు కోరుతున్నారు
కొండచరియలు,జారీ విరిగి పడటం రోడ్డు నిర్మాణ లోపం, ,ఈ విషయం లో తగు జాగ్రత్త లు తీసుకోని మరల ఇలాంటి ఇబ్బందులు జరుగ కుండా రహదారులశాఖ, జిల్లా ఉన్నత,, మండలఉన్నత అధికారులు సంబందించిన వాళ్ళు పట్టించు కొని శాశ్వత పరిష్కారం జరిగేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు, విన్నపం తెలియ జేస్తున్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎంల పర్యటనను చారిత్రాత్మకం చేయాలి: మంత్రి నారాయణ

**- సీఎం, డిప్యూటీ సీఎం పర్యటనకు పక్కా ప్లాన్**
**- జిల్లా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో మంత్రి నారాయణ రివ్యూ..అధికారులకు దిశానిర్దేశం**
**- మంత్రి నారాయణ ఆధ్వర్యంలో పల్లె పండుగ ఏర్పాట్లపై గ్రాండ్ సమీక్ష**

**నెల్లూరు, సెప్టెంబర్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సంయుక్తంగా హాజరవుతున్న ప్రతిష్ఠాత్మక పల్లె పండుగ కార్యక్రమం మరియు జిల్లా పర్యటనను అత్యంత వైభవంగా, ఎలాంటి చిన్నపాటి పొరపాట్లకు కూడా తావివ్వకుండా చారిత్రాత్మకంగా విజయవంతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించారు.



ఈసమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతు, వీఐపీలు, నాయకులు మరియు లక్షల్లో తరలివచ్చే సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, విద్యుత్ మరియు రవాణా శాఖల అధికారులు వంద శాతం సమన్వయంతో రౌండ్-ది-క్లాక్ పనిచేయాలని ఆదేశించారు. వీఐపి భద్రత, స్పష్టమైన ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, పక్కా ట్రాఫిక్ మళ్లింపు ప్లాన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు.



అలాగే సభకు వచ్చే జనాభా కోసం భారీ షామియానాలు, నిరంతర తాగునీరు, మజ్జిగ పంపిణీ మరియు అత్యవసర వైద్య శిబిరాలను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. సీఎం, డిప్యూటీ సీఎం ద్వయం తొలిసారిగా ఈ వేదికపైకి వస్తున్నందున, ప్రతి శాఖాధిపతి స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఈ పర్యటనను నెల్లూరు చరిత్రలోనే ఓ ల్యాండ్‌మార్క్ ఈవెంట్‌గా మార్చాలని ఖచ్చితమైన మార్గదర్శకాలు జారీ చేశారు.

# మాచేతపనిచేపించుకోవడం మీ హక్కు

**- చెప్పింది చేస్తాం, సేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చాం.**
**- ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యతగా పనిచేయాలి మాట వినకుంటే నేరుగా నా దగ్గరికి రండి.**
**- బుచ్చి మున్సిపాలిటీ పలు అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.**

**నెల్లూరు, సెప్టెంబర్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
మాపై నమ్మకంతో ప్రజా ప్రతినిధులుగా గెలిపించిన ప్రజలుపనిచేయించుకోవటం వారి హక్కు అని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అహర్నిషలు పనిచేస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సోమవారం బుచ్చిరెడ్డిపాలెంమున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు ఆమెపాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక నిధులు కేటాయించారని అందులో భాగంగా ప్రతి వార్డులో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వార్డులలో కౌన్సిలర్లు, చైర్పర్సన్ కమిషనర్ మాట వినకుంటే నేరుగా తమ దగ్గరికి రావచ్చు అని, ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి వార్డులో బుచ్చిరెడ్డిపాలెం రూపు రేఖలు మార్చేలా అభివృద్ధి చేస్తున్నామని, గత ప్రభుత్వంలో చేయలేని పనులను సైతం కూటమి చేస్తుందన్నారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజలు కూ టమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆమె కోరారు. జరిగింది రెండేళ్లనని ఇంకా మూడు సంవత్సరాల పరిపాలన కూటమికి ఉంది అని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిని ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోర్ల. సుప్రజా మురళి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త విధానంపై తనిఖీ చేసిన ఎంపీడీవో సుజాతమ్మ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 28:**
ఒంటిమిట్ట మండలంనరవకాటిపల్లి,కొత్త మాధవరం మరియు కొండమాచుపల్లి గ్రామ పంచాయతీల నందు సోమవారం బిన్- బ్యాగ్ విధానము అనగా తడి చెత్త బిన్ నందు పొడిచెత్త బ్యాగ్ ను వేరు వేరు గా తడి చెత్త హరిత రాయబారికి పొడిచెత్త స్వచ్ఛ రథమునకు అందజేయు విధానం అమలును ఎం .పి.డి.ఓ సుజాతమ్మ మరియు డిప్యూటీ ఎం. పి. డి. ఓ చలపతిఅధ్యక్షతన తనిఖీ నిర్వహించడమయినది.ఈ కార్యక్రమం నందు పంచాయతీ కార్యదర్శులు మరియు హరిత రాయబారులు పాల్గొనడమైనది





# వేముల ప్రశాంత్ రెడ్డి సౌజన్యంతో

## పాఠశాలకు సామాగ్రి అందజేత





**వేల్పూర్ మండలం ,జనసముద్రం న్యూస్ సెప్టెంబర్28**

బాల్కొండ నియోజకవర్గంలోని పచ్చల నడకుడ,ఎర్గట్ల, ముచ్కూర్ గ్రామాల హైస్కూల్ కు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సౌజన్యంతో పారిశ్రామికవేత్త అయిన తన వియ్యంకుడు ఏనుగు దయానంద రెడ్డి పలు ప్రభుత్వ పాఠశాలకు ఆరు లక్షల రూపాయలు విలువగల సైన్స్ ల్యాబ్ మెటీరియల్ అందజేశారు. విద్య రంగానికి ఆయన అందిస్తున్న సహకారం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో తోడ్పడుతుందని విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించినందుకు తన వియ్యంకుడు దయానందరెడ్డిముందుకు రావడం అభినందనీయమని ఈ సందర్భంగా వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను విద్యార్థులకు అందించడానికి ఇక ముందు కూడా అవసరం ఉన్నచోట మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే 1,46,650 విలువైన 35 డ్యూయల్ డిస్క్ బెంచీలను భీంగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల యజమాన్యానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, యజమాన్య ప్రతినిధులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సేవలు చిరస్మరణీయం : డాక్టర్ కుక్కమూడి ప్రసాద్





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 28;**

నవయుగ కవి చక్రవర్తి మహాకవి గుర్రం జాషువా సేవలు చిరస్మరణీయమని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ అన్నారు. మహాకవి గుర్రం జాషువా 131వ జయంతి సందర్భంగా సోమవారం మాచర్ల పట్టణంలోని మెయిన్ కూడలి యందు గల ఆయన విగ్రహానికి కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో దళిత ప్రజా సంఘాలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను తన రచనలు, కవిత్వం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన మహాకవి గుర్రం జాషువా అని, సమాజంలోని అంటరానితనం , అస్పృశ్యత, కులవివక్షను నిర్మూలించడానికి తన యొక్క కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాకవి గుర్రం జాషువా అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, పద్మభూషణ్ లాంటి అనేకమైన బిరుదులను ఇవ్వటం జరిగిందని, తన రచనలు, కవిత్వం ద్వారా ఈ సమాజాన్ని మేల్కొల్పినటువంటి వ్యక్తి గుర్రం జాషువా అని, యువత ఆయన యొక్క రచనలను ,కవిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని ప్రసాద్ అన్నారు . శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. గుర్రం జాషువా జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయనకు నివాళులర్పించటం గర్వంగా ఉందని, ఇలాంటి మహాకవులను ప్రతి ఒక్కరూ జ్ఞాపకం చేసుకొని సమాజంలోనే అంటరానితనం నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. బీసీ నవ చైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ.. గుర్రం జాషువా ని స్మరించుకోవడం సంతోషంగా ఉందని ఆయన యొక్క ఆశయాలను సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.

## దాసు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వెంకట శేషు





**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 28/ ద్వారకా తిరుమల**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తిరుప్పానాళ్వార్ మాలదాసు/ మాల దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఏలూరుకు చెందిన తిరుక్కోవల్లూరి వెంకట శేషు, ప్రధాన కార్యదర్శిగా జీలుగుమిల్లికి చెందిన పాముల వరప్రసాద్ నియమితులయ్యారు. ద్వారకాతిరుమలలో కుంకుటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కోశాధికారిగా నేలటూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా జెట్టి రామకృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులు వెంకట శేషు, ప్రసాద్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. దాసులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతామని, ద్వారకాతిరుమలలో సత్ర నిర్మాణానికి కృషి చేస్తామని, రానున్న కార్తీక వన సమారాధనను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. సంఘ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పోలుకొండ వెంకటగిరి, ఉల్దింకల జయకృష్ణ, గజ్జల పుల్లేశ్వరరావు, వీధి లక్ష్మణ దాసు, పోలుకొండ సోమశంకరం, సిరిమామిళ్ల నరసింహారావు, రాజారాం జియ్యార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ స్తంభం పై నుంచి పడి వ్యక్తి మృతి.

**నెల్లూరు, సెప్టెంబర్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఉమ్మడి నెల్లూరుజిల్లా వాకాడు వాకాడు మండల పరిధిలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. సోమవారం కరెంట్ స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా అదుపుతప్పి కిందపడి సోలా.గణేష్(40)ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాద ఘటన వాకాడు మండలం కొండూరు పాలెం గ్రామంలోచోటుచేసుకుంది. సుమారు 20 అడుగుల ఎత్తు నుండి తల కిందులుగా పడటంతో తలకు బలమైన గాయం తగిలి తీవ్ర రక్తస్రావం అయ్యింది. స్థానికులు వెంటనే స్పందించి చూడగా అప్పటికే(40)సంవత్సరాల సోలా.గణేష్ ప్రాణాలు విడిచినట్లుగుర్తించారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గణేష్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.సోలా. గణేష్ కు ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లాడు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. దీంతో గ్రామంలో విషాద వాతావరణం అలుముకుంది.సమాచారం అందుకున్న వాకాడు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా కరెంట్ స్తంభాలు ఎక్కడం ప్రాణాలకే ప్రమాదమని కరెంట్ పనులు చేసేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ఒక్కరోజే రూ.7.59 కోట్ల పనులకు శ్రీకారం

## రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలి : మంత్రి నారాయణ







**నెల్లూరు, సెప్టెంబరు 28, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. నగరంలోని పలు డివిజన్లలో సోమవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ విస్తృతంగా పర్యటించి రూ.7.59 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, చేశారు. రహదారులు, సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, గ్రీనరీ, పార్కులు, ఫౌంటైన్లతో పాటు క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.52వ డివిజన్ రంగనాయకులపేట పెద్దమసీదు సెంటర్‌లో రూ.39 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి భూమిపూజ చేశారు. 54వ డివిజన్ జనార్ధన్‌రెడ్డి కాలనీలో రూ.1.70 కోట్లతో డివైడర్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నగరంలోని ఎండ్‌టు ఎండ్ రోడ్లన్నింటినీ త్వరలో పూర్తి చేస్తామని, శంకుస్థాపన చేసిన పనులన్నీ రెండు నెలల్లో పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు మంత్రి నారాయణ తెలిపారు.

53వ డివిజన్ వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ కింద రూ.4 కోట్లతో Cultivation గ్రీనరీ, బ్యూటిఫికేషన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతంలో షటిల్ కోర్టు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా అక్కడికక్కడే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గాంధీగిరిజన కాలనీలో రూ.1.50 కోట్లతో నూతన పార్కు పనులను ప్రారంభించారు. ముత్తుకూరుగేట్ సెంటర్‌లో ఆనం వెంకటరెడ్డి విగ్రహం వద్ద ఫౌంటైన్ పనులకు శంకుస్థాపన చేశారు.

**ఆలయానికి రూ.5 లక్షల విరాళం**

జనార్ధన్‌రెడ్డి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామల్లేశ్వరస్వామి ఆలయానికి మంత్రి నారాయణ రూ.5 లక్షల విరాళం అందజేశారు. అడగకుండానే విరాళం అందించినందుకు మంత్రికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

**అక్టోబరు 2న స్టేడియం పనులకు భూమిపూజ**

నెల్లూరు పాలిటెక్నిక్ కళాశాలలో అధునాతన స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబరు 2న భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తామని, మూడు విడతల్లో స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. అనంతరం వీఆర్ కాలేజీలో విద్యార్థులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు.

**అభివృద్ధికి రూ.240 కోట్లు**

నెల్లూరు నగర అభివృద్ధికి మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి రూ.240 కోట్లు మంజూరు చేయించారని, నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. నగరంలో తొలి స్టేడియం ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి అభివృద్ధిని గతంలో చూడలేదని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో మంత్రి ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు మంత్రి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పేదల అభ్యున్నతితో పాటు పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి ద్వారా తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీ ఇచ్చిన నగరవాసుల రుణం తీర్చుకోవాలని మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో మేయర్ దేవరకొండ సుజాత, ప్రిన్సిపాల్ రామారావు, అదనపు కమిషనర్ హిమబిందు, కార్పొరేషన్ ఎస్ఈ జానీ, ఈఈ చంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, ఆయా డివిజన్ల టీడీపీ నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు. నారాయణ రూ.5 లక్షల విరాళం అందజేశారు.

అడగకుండానే విరాళం అందించినందుకు మంత్రికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

**అక్టోబరు 2న స్టేడియం పనులకు భూమిపూజ**

నెల్లూరు పాలిటెక్నిక్ కళాశాలలో అధునాతన స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అక్టోబరు 2న భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తామని, మూడు విడతల్లో స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు. అనంతరం వీఆర్ కాలేజీలో విద్యార్థులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు.

**అభివృద్ధికి రూ.240 కోట్లు**

**నెల్లూరు నగర అభివృద్ధికి**

మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి రూ.240 కోట్లు మంజూరు చేయించారని, నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. నగరంలో తొలి స్టేడియం ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఇలాంటి అభివృద్ధిని గతంలో చూడలేదని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో మంత్రి ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు మంత్రి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. పేదల అభ్యున్నతితో పాటు పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని చెప్పారు. అభివృద్ధి ద్వారా తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీ ఇచ్చిన నగరవాసుల రుణం తీర్చుకోవాలని మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో మేయర్ దేవరకొండ సుజాత, ప్రిన్సిపాల్ రామారావు, అదనపు కమిషనర్ హిమబిందు, కార్పొరేషన్ ఎస్ఈ జానీ, ఈఈ చంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, ఆయా డివిజన్ల టీడీపీ నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ రాధాకృష్ణ గొర్రెలు, మేకల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

- అధ్యక్షుడిగా మేకల శ్రీను..
- ఉపాధ్యక్షుడిగా కుందేటి వీర్రాజు..
- సెక్రెటరీగా భోగి ఆనంద్





**జీలుగుమిల్లి: జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

మండలంలోని తాటియాకులగూడెం గ్రామ పంచాయతీ లో శ్రీ రాధాకృష్ణ గొర్రెలు, మేకల సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు ఏకగ్రీవంగా నియమించారు. సంఘం అధ్యక్షుడిగా మేకల శ్రీను, ఉపాధ్యక్షుడిగా కుందేటి వీర్రాజు, సెక్రెటరీగా భోగి ఆనంద్ ను ఎంపిక చేశారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. సంఘం అధ్యక్షుడు మేకల శ్రీను మాట్లాడుతూ గొర్రెలు, మేకల కాపరులు ఎదుర్కొంటున్న పశు వైద్య సేవలు, మందుల లభ్యత, పశువులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. కాపరులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు మరియు ఇతర సహాయంపై అవగాహన కల్పించేందుకు కూడా సంఘం తరఫున చర్యలు చేపడతామని తెలిపారు.

గ్రామంలోని గొర్రెలు, మేకల కాపరులందరినీ సంఘం ద్వారా ఐక్యంగా ముందుకు తీసుకెళ్లి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సహాయ సంచాలకులు డి ఆర్.ఎం సాయి బుచ్చారావు, వెటర్నరీ అసిస్టెంట్ కే. కళ్యాణి, తానికొండ వినయ్ డైరెక్టర్ , నేర్సు సతీష్ డైరెక్టర్ , జెట్టి రాంబాబు డైరెక్టర్ , రాయి రాజు డైరెక్టర్ ,గుడ్లజ రాంబాబు,బుగ్గల రవి, మేకల మంగరాజు, నేరుసు సుబ్బారావు, అమృతపల్లి పండు ,మామిళ్ళ సీతారామయ్య, కూరాకుల శ్రీను, వేటూరి శివ, రాయి సుబ్బారావు తదితరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళాత్మకతకు ప్రతీకగా గణపతి రథం డెకరేషన్

### - ఘనంగా ద్వారకాతిరుమల గణపతి నిమజ్జనం

**జనసముద్రం న్యూస్/సెప్టెంబర్ 28 ఏలూరు జిల్లా/ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమలలో శ్రీ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. 13 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి భారీ మహా ఊరేగింపు సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ విఘ్నేశ్వర యూత్, కొప్పిశెట్టి వారి వీధి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపులో స్వామివారు విశేష పూల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. సన్నాయి డప్పులు, తీన్మార్ డప్పుల హోరు, కాశీకా నృత్య ప్రదర్శనలు, గొరిల్లా వేషాలు, డీజే బాక్సులు, మందుగుండు పటాకుల కాల్పులతో పురవీధులు హోరెత్తాయి. "గణపతి బప్పా మోరియా" నినాదాల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





**ప్రత్యేక ఆకర్షణగా వాహన అలంకరణ**

ఈ వేడుకల్లో స్వామివారిని తీసుకువెళ్లిన వాహన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ట్రాక్టర్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా దేవాలయ నమూనాలో తీర్చిదిద్దారు. రంగురంగుల తాజా పూల తోరణాలు, దేవతా మూర్తుల చిత్రాలు, సాంప్రదాయ శైలిని తలపించే మెట్లు, కట్టడాల రూపకల్పన కళాత్మకతకు తలమానికంగా నిలిచాయి. ఈఅద్భుతమైన డెకరేషన్ మధ్యలో దేదీప్యమానంగా వెలుగొందుతున్న గణనాథుని రూపం భక్తులకు దివ్యానుభూతిని పంచింది. ప్రతి చిన్న వివరాలపై శ్రద్ధ పెట్టి చేసిన ఈ వాహన అలంకరణ పురవీధుల్లో అందరి ప్రశంసలు అందుకుంది.

# మీ గుండెకు మీరే బాధ్యులు



- ఎక్కడికెళ్లినా ఎవరి వాహనాలకు వారే బాధ్యులు బోర్డు కనిపిస్తూ ఉంటుంది రోజుకు పాతిక 30 కిలోమీటర్ తిరిగే వాహ నానికే మనం బాధ్యుల మైనప్పుడు జీవిత కాలమంతా మనల్ని నడిపించే గుండెకు మాత్రం బాధ్యులం కాకుండా పోతామా
ఆ పిడకడంత భాగం మురయించినప్పుడు కూడా హాట్ పేయిల్యూర్ అని ముద్రవేస్తుంటాం నిజానికి నిజానికి అది అచ్చంగా మనిషి పేయిలూరే ఈ ఏడది వరల్డ్ హార్ట్ డే సెప్టెంబర్ 29 హెచ్చరిక లాంటిదే

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి . సెప్టెంబర్ 28**

గుండె చెట్టు లాంటిది మనం రక్షించుకుంటే మనల్ని కాపాడుకుంటుంది ఓ దశ వరకు మనం బొత్తిగా పట్టించుకోకపోయినా తన కర్తవ్యాన్ని తను నిర్వర్తిస్తుంది చాలా సందర్భాల్లో మనిషి వ్యాసనాలకు వైఫల్యాలకు ఒత్తిళ్లకు కుంగు బాట్లకు తాను ఫలితం అనుభవిస్తుంది అమ్మ పొట్టలో ఐదు ఆరు వారాల వయసులో మొదలైన హృదయ స్పందనల్ని ఆయువు తీరేవరకు కొనసాగిస్తుంది గుండెకు అలసట ఉండదు విశ్రాంతి తెలియదు ఆ లబ్ డబ్ లా వెనుక అపారమైన శ్రమ ఉంటుంది అతి సున్నితమైన పనితనం కనిపిస్తుంది పరిమాణం చిన్నదే కావచ్చు కానీ ఆ సేవలు అంత ఎత్తు మనిషి ఆయుర్దాయాన్ని నిర్ణయిస్తాయి గుండె అనేది ప్రత్యామ్నాయమే లేని పంపింగ్ వ్యవస్థ దాని బాధ్యతలు అనేకం సేవలు ఆపారం

ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్ సమృద్ధిగా ఉన్న రక్తాన్ని స్వీకరించి వివిధ భాగాలకు చేరవేస్తుంది

అన్ని వైపుల నుంచి సేకరించిన కార్బన్ డై ఆక్సైడ్ ఎక్కువగా ఉన్న రక్తాన్ని ఊపిరితిత్తులకు పంపుతుంది రక్తంతో పాటే కణజాలాలకు పోషకాలను హార్మోన్లను



పంచుతుంది అనేక వ్యవస్థలకు ముఖ్య సాంకేతాలను బట్వాడా చేస్తుంది మెదడు నుంచి అందే ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తుంది భయానికి గుండె చప్పుడు పెరిగిన నిద్రలో హృదయ స్పందనలు తగ్గిన ఇదంతా గుండెకు మెదడుతోను నాడీ వ్యవస్థ తోను ఉన్న సమన్వయ శక్తి వల్లే సాధ్యమవుతుంది ఆలస్యానికి ఆస్కారమే లేని రవాణా వ్యవస్థల కణాల్లోని వ్యర్థాలను మూత్రపిండాలు కాలేయం ఊపిరితిత్తులకు తరలిస్తుంది ఏ కారణంతో అయినా గుండె మురాయిస్తే సకల సేవలకు అంతరాయం ఏర్పడుతుంది కణాలకు ఆక్సిజన్ అందదు ఒంటికి పోషకాలు లభించవు శరీరంలోని ప్రతి వ్యవస్థ ప్రమాదంలో పడిపోతుంది మనిషి తీవ్ర అలసటకు గురవుతాడు ఊపిరి పడదు స్పృహ తప్పుతుంది పరిస్థితి ప్రాణాంతకం గాను మారవచ్చు కొన్నిసార్లు గుండె నిక్షేపంగానే ఉన్న ఇతర వ్యవస్థల వైఫల్యము దాన్ని ఇబ్బంది పెడుతుంది పురుగునే ఉన్న ఊపిరి తిత్తులు సమస్యల పాలైనప్పుడు సైతం గుండె సమర్థత దెబ్బతింటుంది ఎందుకంటే

మనం తినే తిండి తాగే పానీయాలు అనుసరించే అలవాట్లు భరించే ఒత్తిళ్లు గతి తప్పితే గుండె బలహీన పడుతుంది హృదయ స్పందనలు దారి కుతాయి ఆ ఇబ్బంది తలెత్తకుండా ఉండాలంటే ఈ ఆరు ఎస్ లకు నో చెప్పాలి

సాల్ట్ ఒత్తిడి స్పిరిట్ మద్యం సిగరెట్ ధూమపానం సెడంటరి లైఫ్ స్టైల్ అనారోగ్యకరమైన జీవనశైలి షుగర్ అంటే చక్కెర ఇదే విషయాన్ని ఇంకోలా చెబుతూ ఈ 9 శత్రువులను దరిదాపుల్లోకి కూడా రానివ్వకూడదని హెచ్చరిస్తారు

హైపవర్ టెన్షన్ హై కొలెస్ట్రాల్ మధుమేహం ఊబకాయం అనారోగ్య కరమైన ఆహారం బొత్తిగా వ్యాయామం లేని జీవన విధానం తీవ్ర ఒత్తిడి మద్యపాన వ్యాసనం ధూమపానం అధిక రక్తపోటు హృదయ స్పందనల్ని ప్రమాదకరంగా మార్చేస్తుంది మధుమేహం గుండె కండరాలిని దారుణంగా దెబ్బతీస్తుంది పొగాకు అలవాటు దామనుల బ్లాకేజీ ద్వారా గుండె రుగ్మతలకు కారణం అవుతుంది మితిమీరిన మద్యపానం ఒంట్లో చెడు కొవ్వును పేరు చేస్తుంది దీంతో రక్తనాళాలకు ఆక్సిజన్ రక్తం సరఫరా తగ్గిపోయి గుండె ఇబ్బందుల పాలవుతుంది వ్యాయామానికి స్థానమే అపసవ్య జీవనశైలి ఉప్పులు చక్కెరలు రిఫైండ్ కార్బో హైడ్రేట్లు కుమ్మరించిన ఆహారం ఏదో ఒక రూపంలో గుండెకు గునపపు పోట్లు పొడుస్తాయి ఆరు మార్గాలైన 9 హెచ్చరికలైన ఒకటే లక్ష్యం గుండెను కాపాడుకోండి

కుటుంబాలను రోడ్డున పడనివ్వద్దు ఇంటికి పెద్ద పోతే ఎలాంటి పరిస్థితి ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే అందుకని మద్యం మత్తు సిగరెట్ అనుకొని గుండెను కాపాడుకొని కుటుంబాలకు అండగా నిలుస్తారని కోరుకుంటూ

**మీ మిత్రుడు రెడ్డిమల్ల సత్య నారాయణ**

# ఎస్ఎంసీ ఎన్నికలపై ఉపాధ్యాయులకు అవగాహన

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ సెప్టెంబరు 28**





పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు ఒంటిమిట్ట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం ఒంటిమిట్ట ఎంఆర్సీ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు వీరశేఖర్, డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులకు ఎస్ఎంసీ ఎన్నికల నిర్వహణపై వివరించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎస్ఎంసీ సభ్యుల సంఖ్య, తల్లిదండ్రులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, దాతలు లేదా పూర్వ విద్యార్థుల ప్రాతినిధ్యంపై వివరించారు. ఎన్నిక నిర్వహించేందుకు ఓటర్ల జాబితాలో కనీసం 50 శాతం మంది హాజరు కావాల్సి ఉంటుందని, అంతకంటే తక్కువ హాజరు ఉంటే ఎన్నిక నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందుగా విద్యార్థుల అసెంబ్లీలో సమాచారం ఇవ్వడంతో పాటు తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని, విద్యార్థుల ద్వారా ఆహ్వానం లేదా సమాచారాన్ని పంపి వారి నుంచి అంగీకార పత్రాలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఎంసీలో కనీసం 50 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని తెలిపారు. తల్లిదండ్రుల నుంచి ఎన్నికయ్యే సభ్యుల్లో సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఎస్ఈడీజీ) తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థుల (సీడబ్ల్యూఎస్ఎన్) తల్లిదండ్రులకు ప్రాతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు ఉంటే వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల్లో ఒకరికి ఎస్ఎంసీలో ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని తెలిపారు. ప్రతి తరగతి నుంచి తప్పనిసరిగా ముగ్గురు సభ్యులు ఉండాలనే పాత విధానం ప్రస్తుతం వర్తించదని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తగిన ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఎన్నికలు నిర్వహించవచ్చని అధికారులు వివరించారు. స్థానిక సంస్థల ప్రతినిధుల ఎంపికలో సంబంధిత నిబంధనలు, స్థానిక సంస్థల అధిపతి నిర్ణయం లేదా నామినేషన్‌ను పాటించాలన్నారు. ఎస్ఎంసీ ఎన్నికలకు ముందు 50 శాతం కోరం, మహిళా ప్రాతినిధ్యం, ఎస్ఈడీజీ, సీడబ్ల్యూఎస్ఎన్ ప్రాతినిధ్యం, తల్లిదండ్రుల ఎన్నిక, స్థానిక సంస్థల ప్రతినిధుల నామినేషన్, తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం వంటి అంశాలను ప్రధానోపాధ్యాయులు పరిశీలించుకోవాలని సూచించారు. సమావేశానికి మండల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

## ప్రగడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) సర్వసభ్య సమావేశం

**జనసముద్రంన్యూస్,చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్28**




ఏలూరుజిల్లా,చింతలపూడిమండలం, ప్రగడవరం: రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు.

చింతలపూడి మండలం ప్రగడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతులకు వెన్నెముక వంటివని, గ్రామాల్లోని ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలు, రాయితీలు చేరేలా సొసైటీలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.

రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లను కొరత లేకుండా సకాలంలోఅందుబాటులోఉంచాలనిఅధికారులను, పాలకవర్గాన్ని ఆదేశించారు.

అలాగే అర్హులైన రైతులందరికీ రుణాలు మంజూరు చేసి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి నియోజకవర్గ స్థాయిలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో సొసైటీ అభివృద్ధి ప్రణాళికలు, వార్షిక ఆదాయ-వ్యయాల నివేదికలు, రైతులకు అందించాల్సిన సేవలపై సమగ్రంగా చర్చించారు.

రైతులు తమ పంటలకు సంబంధించి ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ముత్తా రెడ్డి , సొసైటీ అధ్యక్షులు తాళ్లూరి చిన్నా బాబు ,డైరెక్టర్లు, భేతి. నాగేష్, లక్క పాము. వెంకటేశ్వరరావు, ఎక్స్ ఎంపీటీసీ. కనుమత రెడ్డి. రాజారెడ్డి, గ్రామ కార్యదర్శి. తాళం. చెన్నారావు, జనసేన గ్రామ అధ్యక్షులు. కొసన. చంద్రబాబు, చిలుకూరి. సుధీర్ రెడ్డి, చిలుకూరి. శ్రీనివాసరెడ్డి,సహకారశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియుపెద్దసంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నర్సరావుపేట ఎంపీ అభ్యర్థిగా కొమ్మ రవిరాజు నియామకం



**కొమ్మ రవిరాజు,**
**అమరావతి పార్టీ నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి.**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 28:**
అమరావతి పార్టీ నర్సరావుపేట ఎంపీ అభ్యర్థిగా కొమ్మ రవిరాజు ను అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి ప్రకటించడం జరిగింది. రవి బాబు విద్యార్హత డిగ్రీ. ఈ సందర్భంగా రవిరాజు తన నియామకానికి కృషి చేసిన శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి, సమానత్వం, సమగ్ర సంక్షేమమే అమరావతి పార్టీ లక్ష్యమని రవిరాజు అన్నారు.

# రైతులకు సబ్సిడీఉలవలు పంపిణీ



**జనసముద్రం న్యూస్ ,28/9/2026**

అమడగూరు మండలం గుండు వారి పల్లి పంచాయతీలో రైతులకు సబ్సిడీ ఉలవలు సచివాలయ అగ్రికల్చర్ అధికారిఉలవలు బస్తాలు రైతులకు 10 కేజీల బ్యాగుఉలవలు పంపిణీ చేయడం జరిగింది . మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సబ్సిడీ విలువలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది అందులో భాగంగా గుండువారిపల్లి సచివాలయ కేంద్రంలో రైతులకు ఉలవలు పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రావణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఅమడగూరు మండలంతెలుగుదేశం పార్టీ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గుర్రంకొండ తిరుపాల్ పాల్గొనడం జరిగింది తిరుపాల్ మాట్లాడుతూ రైతులకు ఎప్పుడు లేని విధంగా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం రైతులకు ఉలవలు సబ్సిడీ రూపంలో మండల వ్యాప్తంగా సబ్సిడీ ఉలవలు రైతులకు పంపిణీ చేయడంలో ముందుండి పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేస్తున్నారుఅని పేర్కొన్నారు

అంతేకాకుండా రైతులకు సబ్సిడీతో ఎన్నో రకాలు ఎరువులు విత్తనాలు ఇచ్చి ప్రోత్సహిస్తూ ఉందని పేర్కొన్నారు కార్యక్రమంలో ప్రజలు రైతులు అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రిసభ ను జయప్రదం చేయండి.




**నెల్లూరు, సెప్టెంబర్ 28, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గూడూరు పట్టణం పల్లె పండగలు3.0కార్యక్రమంలో భాగంగా.మంగళవారం
ఈ నెల 29న ఉదయగిరి నియోజకవర్గంవరికుంటపాడు మండలం రామాపురం గ్రామం కు విచేస్తున్న.
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణలపర్యటన లో భాగంగా.గూడూరు నియోజకవర్గం జన సమీకరణ కొరకు పరిశీలకులుగా నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన రూరల్ కార్యాలయం నందు ముఖ్యనాయకులతో జరిగిన సమావేశంలో పాల్గొని ముఖ్య మంత్రి మరియు డిప్యూటీ ముఖ్య మంత్రి పర్యటనను జయప్రదం చేయాలనీ తెలుపుతున్న.డాక్టర్ పాశిం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు నియోజకవర్గం టీడీపీ నాయకులకు. కార్యకర్తలు. అభిమానులు పిలుపునిచ్చారు .

# రాజంపేట మున్సిపాలిటీకి సీనియర్ ని ఎంపిక చేయండి:

## - దీపక్ రెడ్డికి కొమ రా విజ్ఞప్తి.





**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28:**
రాజంపేట మున్సిపాలిటీకి దశాబ్దాల తరబడి టిడిపిలో సేవ చేస్తున్న ఒక మంచి సీనియర్ కు అవకాశం ఇవ్వాలని రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య రాష్ట్ర నాయకులు కడప జిల్లా స్థానిక సంస్థల ప్రత్యేక పరిశీలకులు దీపక్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకునేందుకు కడప ఆర్ అండ్ బి కి సోమవారం దీపక్ రెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి మరియు దీపక్ రెడ్డి పార్టీ నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవడం వారిచే వినతిపత్రాలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజవర్గం కు చెందిన పలువురు నాయకులు తమ అభిప్రాయాలను దీపక్ రెడ్డికి తెలియజేయడం జరిగింది. రాజంపేటలో పార్టీకి కష్ట కాలంలో పనిచేసిన పార్టీ సీనియర్లలో ఒకరిని ఎంపిక చేసి చైర్మన్ అభ్యర్థిగా నిలబెట్టాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నర్సయ్య విజ్ఞప్తి చేశారు. 24 ఎన్నికల ముందు పార్టీలో చేరిన నాయకులకు తదుపరి వచ్చే స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కాగా రాజంపేట మున్సిపాలిటీకి చెంది అందరికీ తెలిసిన ఒక సీనియర్ కు ఇస్తే విజయ అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. అవకాశవాదులు వస్తుంటారు,పోతుంటారని అలాంటి వారికి అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో పార్టీ బలహీనపడుతుందని నరసయ్య దీపక్ రెడ్డికి వివరించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే అభ్యర్థిని ఎంపిక చేస్తామని దీపక్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. రాజంపేట మున్సిపాలిటీకి బీసీ జనరల్ కు కేటాయించా రని జరుగుతున్న ముందస్తు ప్రచారం వల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, ఏ కేటగిరికి రిజర్వేషన్ వచ్చి నా పార్టీకి దశాబ్దాల తరబడి సేవ చేస్తున్న వారికే అవకాశం కల్పించాలని వెంకట నరసయ్య, దీపక్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది. నాయకులను కలిసిన వారిలో జెసిబి సుబ్బారెడ్డి, అన్నం నాగేంద్ర మామిళ్ళ ఈశ్వరయ్య, రాము యాదవ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో 5 వేల మందికి అన్న సమారాధన



**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/సెప్టెంబర్ 28 /ద్వారకాతిరుమల**
ద్వారకాతిరుమల హైస్కూల్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికి వివిధ రకాల కూరగాయలతో ఎంతో ఆకర్షణీయంగా అలంకరించారు.
ఈ ప్రత్యేక కూరగాయల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.అనంతరం వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్న సమారాధనకు విశేష స్పందన లభించింది. సుమారు 5,000 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కమిటీ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెస్సార్ ట్రస్ట్ అధినేత మొగతడకల శ్రీనివాసరావు విచ్చేసి స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# నిమ్మనపల్లి మండలం వెంగం వారి పల్లి గ్రామంలోని రెండు దేవాలయాల్లో చోరీ




**జనసముద్రం న్యూస్, మదనపల్లి(నిమ్మనపల్లి) సెప్టెంబర్ 28:**
నిమ్మనపల్లి మండలం వెంగంవారి పల్లి గ్రామం పాత కొండసాని వారి పల్లి బోయకొండ గంగమ్మ గుడిలో ఈ నెల 27 న రాత్రి దుండగుడు సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ రాడ్డు మరియు లిక్విడ్ సహాయంతో గేటు ద్వారాలు పగలగొట్టి సుమారు 40 వేల రూపాయలు, అమ్మవారి తాళిబొట్టును మరియు సీసీ కెమెరా వైఫై రౌటర్ను తీసుకెళ్లాడు.
అదే రోజు ఇదే గ్రామానికి చెందిన వెర్రివారి పల్లిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తలుపులను రాడ్డు సహాయంతో పగలగొట్టి హుండీలో ఉన్నటువంటి సుమారు1500రూపాయలు అపహరించుకుపోయినట్లు ఆ గ్రామ ప్రజలు వాపోయారు.



పై రెండు ఘటనలను నిమ్మనపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేసి నింద్యతుడిని పట్టుకొని తీసుకెళ్లిన సొమ్మును తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు.

# అనంతపురం రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ -2026

## అక్టోబర్ 2 నుంచి 4 వరకు ఆర్ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్,28,అనంతపురం:**
అనంతపురం జిల్లాలో ఆర్ఎస్ఎఫ్ఐ ( ఆర్ ఎస్ ఎఫ్ ఐ) జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ ఈవెంట్స్ 2026ను అక్టోబర్ 2నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి రోలర్ స్కేటింగ్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.
ఈ ఛాంపియన్‌షిప్‌లో రింక్ ఈవెంట్స్ ఆలమూరులో నిర్వహించనుండగా, రోడ్ ఈవెంట్స్ అనంతపురం నగరంలోని డాల్ఫిన్స్ రెస్టారెంట్ సమీపంలోని వెన్సర్ ప్రాంతంలో నిర్వహించనున్నారు.
జిల్లాలోని వివిధ మండలాల నుంచి ప్రతిభావంతులైన స్కేటర్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.
జిల్లా స్థాయి పోటీల ద్వారా క్రీడాకారుల్లో పోటీ స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే



క్రీడాకారులకు మంచి వేదికగా ఈ ఛాంపియన్‌షిప్ ఉపయోగపడనుంది.
ఈ పోటీలను రవి బాలా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.
జిల్లాలోని రోలర్ స్కేటింగ్ క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రులు మరియు క్రీడాభిమానులు ఈ ఛాంపియన్‌షిప్‌కు సహకరించాలని నిర్వాహకులు కోరారు.

# ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 28:**
మాచర్ల పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న కూటమి నాయకులకు అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రూ. 55 కోట్లతో గోపవరంలో నిర్మించిన 220/33 కె వి సబ్‌స్టేషన్ ప్రారంభం





**- ముఖ్య అతిథులుగా హాజరైన ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**
**- కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభోత్సవం**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు**
ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం సెప్టెంబర్ 28 : కైకలూరు మండలం గోపవరం గ్రామంలో ప్రభుత్వం సుమారు రూ. 55 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 220/33 కె వి.విద్యుత్ ఉప కేంద్రాన్ని (సబ్‌స్టేషన్) సోమవారం ఘనంగా ప్రారంభించారు.
కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనసభ ఉపసభాపతి (డిప్యూటీ స్పీకర్) కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఆర్డీవో ఏలూరు లక్ష్మీ ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
అక్వా రంగానికి విద్యుత్ సరఫరా ఎంతో కీలకం: ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. కైకలూరు నియోజకవర్గం అక్వా రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఈ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని పేర్కొన్నారు.
గతంలో తాను మంత్రిగా పనిచేసిన సమయంలో రైతులకు రూపాయి కూడా ఖర్చు లేకుండా ప్రభుత్వం ద్వారా రూ. 100 కోట్ల విలువైన 1600 కంటే ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్లను నియోజకవర్గానికి అందించామని గుర్తుచేశారు.
నియోజకవర్గానికి మొత్తం 5 సబ్‌స్టేషన్లు మంజూరు కాగా, గోపవరంలో రూ.55 కోట్లతో నిర్మించిన ఈ సబ్‌స్టేషన్ ఏలూరు జిల్లాలోనే 2వ అతిపెద్ద సబ్‌స్టేషన్‌గా నిలుస్తుందన్నారు.
ఇటీవల సెప్టెంబర్ 21న కొండంగి 33/11 కె వి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించామని, చిన్నతాడినాడ గ్రామంలో నిర్మిస్తున్న 33/11 కె వి సబ్‌స్టేషన్‌ను మరో 45 రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు.
వైవాక, పెంచికలమర్రు గ్రామాల్లో 33/11 కె వి సబ్‌స్టేషన్లకు త్వరలోనే భూమిపూజ చేసి, పనులు వేగవంతం చేస్తామని చెప్పారు.
ప్రభుత్వ రాయితీతో అక్వా రైతులకు ప్రతి యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ. 1.50 లకే అందిస్తున్నామని తెలిపారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు.
రానున్న రోజుల్లో ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
కామినేని శ్రీనివాస్ నాయకత్వం నియోజకవర్గానికి లభించడం అదృష్టం: మంత్రి గొట్టిపాటి, డిప్యూటీ స్పీకర్ రఘురామ
కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ..
కామినేని శ్రీనివాస్ లాంటి అనుభవజ్ఞుడైన నాయకుడు ఎమ్మెల్యేగా ఉండటం కైకలూరు నియోజకవర్గ ప్రజల అదృష్టమని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఆయనకు ఆయనే సాటి అని, తన చాకచక్యంతో విద్యుత్ సబ్‌స్టేషన్లు, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తున్నారని ప్రశంసించారు.
భారీగా హాజరైన నాయకులు, అధికారులు:
ఈ కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి, డైరెక్టర్ ఎ.కె.వి భాస్కర్, డైరెక్టర్ (టెక్నికల్) ఎ. మురళి కృష్ణ యాదవ్, ఎస్ఈ (ఆపరేషన్) యమ. భాగ్యరాజు, చీఫ్ ఇంజనీర్లు కె. బిందు, యమ్ . వెంకట సుబ్బయ్య, ఈఈలు జి.బి శ్రీనివాసరావు, కన్నయ్య నాయుడు, జయకర్ రాయ్,యస్. కోటేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, మాజీ ఎమ్మెల్యే గంట మురళి, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్, ఇతర ఎన్డీయే నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆక్వా రైతులు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచర్లలో అరాచక వైసీపీ ఖాళీ..!

**- అభివృద్ధి వైపే రాజకీయ అడుగులు..!**
**- వైసీపీని వీడి, టీడీపీలోకి వలస వచ్చిన 28 కుటుంబాలు..!**
**- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం..!**




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 28:**
మాచర్ల నియోజకవర్గంలో అరాచక వైసీపీ ఖాళీ అవుతుందని,కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అందిస్తున్న సంక్షేమాన్ని చూసి.., అభివృద్ధి కాంక్షతో ముందుకు సాగుతున్న టిడిపిలోకి వలసలు పెరుగుతాయని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యేజూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. మాచర్ల పట్టణంలోని 3,4,5 వార్డుల నందు పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. టిడిపి మైనారిటీ నాయకులు షేక్ ఖాసిం సైదా ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 28 కుటుంబాల వారు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. పార్టీలోకి వస్తున్న వారికి కండువా కప్పి, ఆయన సాదరంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్ల పాలనలో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే.., మరోవైపు ప్రశాంత వాతావరణంలో ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి, వైసీపీ నాయకులుఆపార్టీని వీడి, టిడిపిలోకి చేరుతున్నారని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో వైసీపీ నుంచి మరిన్ని వలసలు ఉంటాయన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవ రెడ్డి, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, కొమెర దుర్గారావు, బృంగా రమణ, గట్ల కోటిరెడ్డి, సుభాని, వజ్రం నాయక్ పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ టీడీపీ పతి ఇంటి సమస్య పరిష్కారమే లక్ష్యం!

## 21,25వ వార్డుల్లో జరిగిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం, సెప్టెంబర్ 28;**
మాచర్ల పట్టణంలోని 21,25వ వార్డులో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డు లోని ప్రజలు బోరు సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కొందరు చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు



లేవని స్థానికులు తెలియజేయగా, వెంటనే మాచర్ల టౌన్ ఏంఆర్ఓ కి ఫోన్ చేసి అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ కార్డులు అందేలా చూడాలని కోరారు. ప్రజల సమస్యలను విని "తర్వాత చూద్దాం" అని వదిలేయకుండాడ అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కారం కోసం కృషి చేయడం యాగంటి మల్లికార్జున రావు ప్రజా సేవా తీరుకు నిదర్శనం. ప్రతి ఇంటి గడపకు టీడీపీడ ప్రతి సమస్యపై తక్షణ స్పందన
**ప్రజల కోసం నిరంతరం ముందుండే నాయకత్వం!**
ఇంటింటికీ తెలుగుదేశం ప్రజలతో మమేకండ సమస్యల పరిష్కారమే సంకల్పం! ఈ కార్యక్రమంలో 25 వార్డు ఇన్చార్జి దొడ్డా చంద్రశేఖర్ రావు (చందు), స్వామి, జనసేన. వినోద్, జనసేన. లక్ష్మణ్, దొడ్డా. వెంకటేష్, నందంగారి. సురేష్, షైక్. లాలు, షైక్. బాధన్ భాయ్, బొజ్జ. శ్రీను, చిరుమామిళ్ల. శేఖర్, షైక్. బాషా, దొడ్డా. కృష్ణ, దొడ్డా. నరసింహారావు, కొమ్ము. ప్రసాద్, గడిగంట్ల. ఏసుబాబు, భాగం. శ్రీను, బుట్టి. మారుతి కిరణ్, మందుల. గణేష్, చింతమళ్ళ. అడవి రాముడు, అందుగుల. అనిల్, దొడ్డా. పోలయ్య పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, 21,25వ వార్డుల ప్రజలు పాల్గొన్నారు.






జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

# విలేఖరులు కావలెను

http://www.janasamudram.com

**జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..**




జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

**సంప్రదించండి..**

**9494184136**

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram